హైదరాబాద్
శనివారం-14
నవంబర్-2026

పేజీలు-8

balagamtv100@gmail.com

బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/

పరీక్షల్లో పేపర్ లీకేజీలకు చెక్..



మిగతా 2లో..

శుద్ధి జలాల వినియోగానికి శ్రీకారం

- మల్కాజిగిరి పరిధిలో తొలిసారిగా ఎస్టీపీ నీటి వినియోగం
- గ్రీన్ వాటర్ ట్యాంకర్లను ప్రారంభించిన ఎంఎంసీ కమిషనర్
- శుద్ధి జలాల వినియోగానికి ముందుకొచ్చిన తొలి సంస్థగా వాసవి గ్రూప్
- మూడు ఎస్టీపీల నుంచి రోజుకు 56 లక్షల లీటర్ల నీరు అందుబాటులోకి
- నిర్మాణ పనులకు తాగునీరు, భూగర్భ జలాలకు బదులుగా శుద్ధి జలాల వినియోగం

వివరాలు 3లో..

మహిళలకు భారీ రాయితీ..

- 15 రోజుల ఛార్జీతో నెలరోజుల బస్ ప్రయాణం!
- ఎంఎస్‌టీ పాస్‌లపై 9 ప్రత్యేక సౌకర్యాలు ప్రకటించిన టీజీఎస్ ఆర్టీసీ



వివరాలు 3లో..

తెలంగాణ పెట్టుబడులకు అనుకూలమని ప్రపంచానికి చాటడమే
భారత్ సమ్మిట్ లక్ష్యం

- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్
- 70 దేశాల నుంచి వెయ్యి మంది ప్రతినిధుల రాక..
- రాహుల్ గాంధీ పర్యటనపై రాజకీయ వివాదానికి సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్
- కేంద్రం వైఖరిపై సీఎం అసంతృప్తి



హైదరాబాద్, నవంబర్ 13: తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమైన గమ్యస్థానమని ప్రపంచానికి చాటిచెప్పడమే భారత్ సమ్మిట్ నిర్వహణ ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్ ఆర్‌డీలో ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ వాతావరణం, రాష్ట్రంలోని పారిశ్రామిక అవకాశాలు పెట్టుబడులకు అనుకూలంగా ఉన్నాయని సీఎం పేర్కొ న్నారు. గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి ఇప్పటికే ఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించామని, ముంబై, అహ్మదాబాద్ లలోనూ నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 13, 14 తేదీల్లో జరుగుతున్న భార త్ సమ్మిట్‌కు సుమారు 70 దేశాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులు హాజరవుతు న్నారని చెప్పారు. వివిధ రంగాలు, వివిధ హోదా ల్లో ఉన్న ప్రము ఖులను ఆహ్వానించామని, వారు హైదరాబా ద్‌ను ప్రత్యక్షంగా సందర్శించి రాష్ట్ర పారిశ్రామిక విధానాలు, పెట్టుబడి అవకాశాలను తెలుసుకుంటారని వివరించారు.భారత్ సమ్మిట్‌కు ఆహ్వానించిన కొంతమందికి తొలుత అనుమతులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆ తర్వాత నిరాకరించిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే నిర్ణయాలను బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు. కిషన్ రెడ్డి, రాంచందర్ రావు, కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, తుమ్మిడిహట్టి ప్రాజెక్టు వంటి ప్రభుత్వ నిర్ణయాలను కూడా ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని

మిగతా 3లో..

పరీక్షల్లో పేపర్ లీకేజీలకు చెక్..



- ఆన్‌లైన్ విధానమే పరిష్కారం!
- పరీక్షల సంస్కరణలపై కేంద్ర ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్‌తో సీఎస్ సంజయ్ జాజు సమావేశం
- పారదర్శకత, భద్రతకు సాంకేతికతను జోడించాలి..
- తెలంగాణ రెసిడెన్షియల్ విద్యా విధానంపై అమృత్ లాల్ మీనా ప్రశంసలు..
- వచ్చే నెలాఖరులో కేంద్రానికి నివేదిక

వివరాలు 2లో..

కాంగ్రెస్ పాలన ఎల్‌నినో కంటే
ప్రమాదకరం

- మాజీ మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్, నవంబర్ 13: కరువు పరిస్థితుల్లో ప్రజలను, రైతులను ఆదుకోవాల్సింది పోయి గ్లోబల్ సమ్మిట్ పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుబారా ఖర్చు చేస్తున్నాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణను పదేళ్లు వెనక్కి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెసోళ్లు గోబెల్స్ మాటలు మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలన ఎల్‌నినో కంటే ప్రమాదకరమని అన్నారు. భూములు అమ్ముకుంటూ పోతే బొందలగడ్డకు కూడా భూములు మిగలవని మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ, హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీ భూములను అమ్ముతూ భూముల అమ్మకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిండని విమర్శించారు. ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాల్సిన మియాపూర్ ట్రక్ పార్క్ భూములను, రియల్ ఎస్టేట్ దందాల కోసం ఎకరాకు రూ.100 కోట్ల చొప్పున రేవంత్ అమ్మకానికి పెట్టిండని విరుచుకుపడ్డారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఈ భూముల వేలంలో ఎవరైనా పాల్గొంటే భవిష్యత్తులో వాటి అనుమతులను తప్పకుండా రద్దు చేస్తామని హెచ్చరించారు.



ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ల భరోసా

- హైదరాబాద్‌లో 'ఆటో నగర్ కాలనీ' ఏర్పాటుకు ఆమోదం
- ఆటో డ్రైవర్ కుటుంబాలకు సొంతింటి అవకాశం
- నాలుగు ప్రాంతాల్లో రూ.220 కోట్లతో గృహ సముదాయాల నిర్మాణం
- ఒక్కో ప్రాంతంలో 500 చొప్పున మొత్తం 2,000 ఫ్లాట్లు
- ఇందిరమ్మ ఇళ్లు--టవర్స్ పథకం నిబంధనల ప్రకారం ఇళ్ల కేటాయింపు : డీపీఆర్, ఆర్థిక ప్రతిపాదనలు సిద్ధం చేయాలని హౌసింగ్ బోర్డుకు ఆదేశాలు



మిగతా 2లో..

గురుకుల విద్యార్థులకు సరుకుల సరఫరాలో జాప్యంపై మంత్రి అడ్లూరి ఆగ్రహం

- నవంబర్ 16లోగా పెండింగ్ వస్తువులు అందించాలి.. లేదంటే కఠిన చర్యలు
- మఫత్లాల్ సంస్థకు హెచ్చరిక.. నవంబర్ 25లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం
- విద్యార్థుల సంక్షేమంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో..

పారిశ్రామిక ఒప్పందాల అమలుపై ఏటా ఆడిట్ రిపోర్ట్

- పెట్టుబడులు వేగంగా కార్యరూపం దాల్చేలా నిరంతర పర్యవేక్షణ
- 2024 జూన్ నుంచి వచ్చిన పెట్టుబడులకు చట్టపరమైన రక్షణ
- పరిశ్రమల అనుమతులకు సెల్ఫ్ సర్టిఫికేషన్...
- రియల్ టైమ్‌లో క్లియరెన్స్
- మొత్తం రూ.32.49 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర పెట్టుబడి ప్రతిపాదనలు
- 25 సెక్టోరల్ పార్కుల ఏర్పాటు...
- ఎంఎస్ఎంఈలకు మరింత ప్రోత్సాహం

4లో..



- టెక్నాలజీ అర్థం కాకుండా విమర్శించేవాళ్లు ముందు నేర్చుకోండి
- సీఐఐ భాగస్వామ్య సదస్సు మీడియాతో సీఎం చంద్రబాబు

భగవద్గీత మత గ్రంథం కాదు.. సమగ్ర జీవన శాస్త్రం!

- న్యూరోసైన్స్ కోణంలో గీతా సందేశం నేటి తరానికి ఎంతో అవసరం:
- ఒత్తిడి, భయం, ఆందోళనలను జయించే శక్తి భగవద్గీతలో ఉంది..
- పుస్తకాలను తెలుగు, హిందీలోకి అనువదించాలని సూచన..
- 'భగవద్గీత ఇన్ ది లెన్స్ ఆఫ్ న్యూరోసైన్స్' ఆవిష్కరణ

వివరాలు 2లో..

పెట్టుబడులు పెట్టండి..



- అన్ని విధాలా సహకరిస్తాం
- తెలంగాణ అవకాశాల ఖని... పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం
- పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం
- భారత్ సమ్మిట్‌లో పలు కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం

2లో..

సిద్దిపేటలో గులాబీ
జెండా ఎగరేస్తాం..

- మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, నిమ్స్ వ్యవహారాలపై కవిత సంచలన ఆరోపణలు
- నిమ్స్‌లో రూ.100 కోట్ల అవినీతి జరిగిందంటూ ఆరోపణలు..
- 19న సిద్దిపేటకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించాలని డిమాండ్



సిద్దిపేట, నవంబర్ 13: రాబోయే ఎన్నికల్లో సిద్దిపేటలో తెలం గాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావుపై తీవ్ర ఆరో పణలు చేస్తూ, ఆయనను ప్రజా జీవితం నుంచి తప్పిస్తామని వ్యాఖ్యానిం చారు. శుక్రవారం సిద్దిపేటలోని రంగ ధాంపల్లి చౌరస్తాలో అమరవీరుల స్తూ పం సమీపంలో తన భర్త అనిల్‌తో కలి సి తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యా లయ నిర్మాణానికి కవిత భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన మీడి యా సమావేశంలో మల్లన్నసాగర్, కొండ పోచమ్మ సాగర్, నిమ్స్ తదితర అం శాలపై హరీశ్ రావులను లక్ష్యంగా చేసు కుని పలు

మిగతా 3లో..

జానయ్య కు అండగా రంగంలోకి
బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాలు

- బీసీలు పరిపాలన సీటులో కూర్చోవడం ఓర్వలేని వారే జానయ్య పై కుట్ర పన్నారు
- ఆరోపణలు చేసిన వారు ఆధారాలు బయటపెట్టాలి
- బీసీ వీసీ వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ, ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారు
- మహిళను అడ్డంపెట్టి తెర వెనుక కథను నడిపిస్తున్న వారిని తక్షణమే గుర్తించి శిక్షించాలి
- జానయ్య విసి పదవి చేపట్టాకే బడుగు విద్యార్థులకు, ఉద్యోగులకు న్యాయం జరుగుతుంది
- సోమవారం డీజీపీని కలిసి న్యాయం చేయాలని కోరుతాం
- రెండు మూడు రోజుల్లోనే బిసి/ఎస్సి /ఎస్ టి/ మైనార్టీ మేధావులతో కలిపి నిజనిర్ధారణ కమిటీ వేస్తాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో నేతల వెల్లడి

మిగతా 4లో..

గురుకుల విద్యార్థులకు సరుకుల సరఫరాలో జాప్యంపై మంత్రి అడ్లూరి ఆగ్రహం



- నవంబర్ 16లోగా పెండింగ్ వస్తువులు అందించాలి.. లేదంటే కఠిన చర్యలు
- మఫత్లాల్ సంస్థకు హెచ్చరిక..
- నవంబర్ 25లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం
- విద్యార్థుల సంక్షేమంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు:
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్, నవంబర్ 13:
రాష్ట్రంలోని గురుకులాలు, ప్రభుత్వ వసతి గృహాలు, కేజీబీవీలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవసరమైన నిత్యావసర సరుకులు, విద్యా సామగ్రి, స్టూడెంట్ కిట్ల సరఫరాలో జాప్యంపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్ణీత గడువులోగా సరఫరా పూర్తి చేయకపోతే టెండర్ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పీఎంయూ (ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్) ద్వారా గురుకుల విద్యాసంస్థలకు జరుగుతున్న సరుకులు, విద్యార్థుల కిట్లు, ఇతర సామగ్రి సరఫరాపై మంత్రి సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులతో సరఫరా పురోగతి, పెండింగ్ వస్తువులు, నాణ్యత, క్షేత్రస్థాయి పర్యవేక్షణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మఫత్లాల్ సంస్థకు హెచ్చరిక.. ఆగస్టులోనే టెండర్ ప్రక్రియ పూర్తిచేసి కాంట్రాక్టర్లకు ఆర్డర్లు ఇచ్చినప్పటికీ, విద్యాసంస్థల ఇండెంట్లకు అనుగుణంగా పూర్తిస్థాయిలో సరుకులు సరఫరా కాకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మఫత్లాల్ సంస్థ సరఫరాలో జాప్యాన్ని ప్రస్తావిస్తూ, పెండింగ్‌లో ఉన్న సుమారు 2,000 జతల రెండో విడత తెల్ల సాక్సులు, 3,000 ట్రంకు పెట్టెలతో పాటు ఇతర వస్తువులను నవంబర్ 16లోగా అందించాలని ఆదేశించారు. సరఫరా సంస్థ ప్రతినిధులు ఈ నెల 16వ తేదీలోగా పెండింగ్ వస్తువులన్నింటినీ అందిస్తామని హామీ ఇచ్చారు. గడువులోగా సరఫరా పూర్తి చేయకపోతే ఒప్పంద నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ.. గురుకులాలకు సరఫరా చేసే ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని మంత్రి సూచించారు. వస్తువుల నాణ్యతను పరిశీలించి ధ్రువీకరించే అధికారులు ఎవరు? పాఠశాలల్లో సరుకుల స్వీకరణ, నిల్వ, పంపిణీ బాధ్యతలు ఎవరికి అప్పగించారు? అనే అంశాలపై అన్ని శాఖల అధిపతులు సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

ప్రతి జిల్లాకు నోడల్ అధికారి.. గురుకులాల్లో సరుకుల కొరత రాకుండా ముందస్తుగా బఫర్ స్టాక్ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాకు నోడల్ అధికారిని నియమించి సరుకుల నిల్వలు, సరఫరా, పంపిణీని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శించి ఇండెంట్లకు అనుగుణంగా సరుకులు అందుతున్నాయా లేదా పరిశీలించాలని తెలిపారు.

నవంబర్ 25లోగా నివేదిక.. అన్ని విద్యాసంస్థలకు అవసరమైన వస్తువుల సరఫరాను పూర్తి చేసేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. నవంబర్ 25లోగా సరఫరా పురోగతిపై సమగ్ర నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం, విద్య, వసతి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేదని మంత్రి హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అవసరమైన వస్తువులు సమయానికి అందేలా అధికారులు, పీఎంయూ, సరఫరా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్షలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి, పీఎంయూ చైర్మన్ గుగులోతు రవి, ఐఏఎస్, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బి.ఎల్. సంతోష్, పీఎంయూ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా కార్తీక మాస ప్రత్యేక పూజలు





ఆకాశదీపం, సహస్ర లింగార్చన.. సహస్ర దీపాలంకరణ, ఊయల సేవ నిర్వహణ

అమరావతి, నవంబర్ 13 : కార్తీక మాసం సందర్భంగా శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆకాశదీపం, సహస్ర లింగార్చన, సహస్ర దీపాలంకరణ, ఊయల సేవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో వీకే శీనా నాయక్ పాల్గొన్నారు. అలాగే ట్రస్ట్ బోర్డు సభ్యులు రాఘవరాజు, ఎ. శ్రీనివాసరావు, సరిత, పద్మావతి ఠాకూర్, జి.వి. నాగేశ్వరరావు, కళావతి, ప్రత్యేక ఆహ్వానితులు వి. శంకరబాబు తదితరులు పాల్గొన్నారు. కార్తీక మాస ప్రత్యేక పూజలతో ఆలయంలో భక్తిమయ వాతావరణం నెలకొంది.

పెద్ద శేష వాహనంపై మలయప్పస్వామి దర్శనం

నాగుల చవితి సందర్భంగా తిరుమాడ వీధుల్లో వైభవంగా వాహన సేవ

అమరావతి, నవంబర్ 13 : నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలలో శుక్రవారం రాత్రి పెద్ద శేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన వాహన సేవలో స్వామివారు తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. ఈ వేడుకను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పురాణాల ప్రకారం సర్పరాజైన ఆదిశేషుడు శ్రీమహావిష్ణువుకు నివాస భూమిగా, శయన తల్పంగా, సింహాసనంగా సేవలందిస్తాడు. రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరాముడిగా స్వామివారికి అత్యంత సన్నిహితుడిగా ఆదిశేషుడు నిలిచాడు. శ్రీవైకుంఠంలోని నిత్యసూరుల్లో ఆదిశేషుడు ప్రముఖుడు. దాసభక్తికి ప్రతిరూపమైన ఆదిశేషుడిపై ఉభయ దేవేరులతో కలిసి స్వామివారు విహరించడం భక్తులకు శరణాగతి తత్వాన్ని చాటిచెబుతుంది. అందుకే శ్రీవారి బ్రహ్మోత్సవాల్లోనూ తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే కల్పించడం విశేషం. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్. వెంకయ్య చౌదరి, తిరుపతి జేఈవో డాక్టర్ శరత్, శ్రీవారిఆలయడిప్యూటీఈవోభాస్కర్, వీజీవో సురేంద్ర, పేష్కార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సోనియమ్మ జీవితం ప్రేమ, త్యాగం, సేవకు ప్రతిరూపం!

- ఎజర్నీ ఆఫ్ లవ్' పుస్తకాన్ని ఆసక్తిగా చదివిన మంత్రి వాకిటి శ్రీహరి
- భారతదేశంతో సోనియా గాంధీది విడదీయలేని ఆత్మీయ అనుబంధం..
- ప్రజాసేవ వరకు ఆమె జీవన ప్రయాణం స్ఫూర్తిదాయకమని మంత్రి ప్రశంసలు



హైదరాబాద్, నవంబర్ 13:
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జీవిత ప్రయాణం ప్రేమ, త్యాగం, కుటుంబ అనుబంధాలు, ప్రజాసేవకు నిలువెత్తు నిదర్శనమని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కొనియాడారు. సోనియా గాంధీ జీవన ప్రస్థానం, భారతదేశంతో ఆమెకు ఏర్పడిన ఆత్మీయ బంధాన్ని వివరిస్తూ రచించిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకాన్ని మంత్రి ఆసక్తిగా చదివారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కొన్ని జీవితాలు చరిత్రలో నిలిచిపోతాయని, మరికొన్ని కోట్లాది మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, సోనియా గాంధీ జీవితం ఈ రెండింటికీ నిదర్శనమని పేర్కొన్నారు. ఇటలీలో జన్మించి భారతదేశానికి కోడలిగా వచ్చిన సోనియా గాంధీ.. ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలను స్వీకరించి, భారత ప్రజల సుఖదుఖాలతో మమేకమయ్యారని అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీతో ఆమెకు ఉన్న ప్రేమానుబంధం, కుటుంబం పట్ల చూపిన మమకారం, జీవితంలో ఎదురైన విషాదాలను అధిగమించి ముందుకు సాగిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

విషాదాలను అధిగమించిన అసాధారణ ధైర్యం

ప్రేమించిన వ్యక్తిని కోల్పోవడం జీవితంలో అత్యంత విషాదకరమైన ఘట్టమని, అలాంటి తీరని వేదనను గుండెల్లో దాచుకుని కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ, ప్రజల పట్ల తన బాధ్యతను గుర్తించి ముందుకు సాగిన సోనియా గాంధీ మనోధైర్యం అసామాన్యమని మంత్రి అన్నారు. భారతదేశం ఆమెకు కేవలం నివాస ప్రాంతం మాత్రమే కాదని, జీవితంలో విడదీయలేని భాగంగా మారిందని పేర్కొన్నారు. జన్మభూమి వేరైనా భారతదేశాన్ని తన సొంత దేశంగా భావించి ప్రజల ప్రేమాభిమానాలను సంపాదించుకున్నారని కొనియా డారు.

అధికారానికి మించి ఆదర్శాలకు ప్రాధాన్యత

రాజకీయ జీవితంలో ఎన్నో విమర్శలు, సవాళ్లు ఎదురైనా సహనం, హుందాతనం, విలువలతో ముందుకు సాగిన నాయకురాలిగా సోనియా గాంధీ నిలిచారని శ్రీహరి పేర్కొన్నారు. అధికారం కంటే ఆదర్శాలు గొప్పవని, పదవుల కంటే ప్రజల విశ్వాసం విలువైనదని తన రాజకీయ ప్రస్థానంతో చాటిచెప్పారని అన్నారు. 2004లో ప్రధానమంత్రి పదవిని స్వీకరించకుండా తీసుకున్న నిర్ణయం ఆమె రాజకీయ జీవితంలో ప్రత్యేక అధ్యాయమని అభిప్రాయపడ్డారు. పేదలు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె చూపిన చొరవ, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని తెలిపారు.

తెలంగాణ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో సోనియా గాంధీ పోషించిన పాత్రను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గౌరవించి రాష్ట్ర ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయం ఆమెకు తెలంగాణ సమాజంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించిందని పేర్కొన్నారు. ప్రేమ మనిషిని కుటుంబానికి దగ్గర చేస్తుందని, త్యాగం సమాజానికి దగ్గర చేస్తుందని, సేవ ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని కల్పిస్తుందని అన్నారు. ఈ మూడు విలువలకు సోనియా గాంధీ జీవితం ప్రతిరూపమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు సోనియా గాంధీ ఎప్పటికీ ఆత్మీయ నాయకురాలు, మన సోనియమ్మేనని మంత్రి వాకిటి శ్రీహరి భావోద్వేగంతో వ్యాఖ్యానించారు.

పరీక్షల్లో పేపర్ లీకేజీలకు చెక్..

- తెలంగాణ రెసిడెన్షియల్ విద్యా విధానంపై అమృత్ లాల్ మీనా ప్రశంసలు..
- వచ్చే నెలాఖరులో కేంద్రానికి నివేదిక

హైదరాబాద్, నవంబర్ 13:
పరీక్షల నిర్వహణలో అక్రమాలకు తావులేకుండా పారదర్శకత, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సురక్షిత పరీక్షా విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని, ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ ద్వారా ప్రశ్నపత్రాల లీకేజీ అవకాశాలను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో పరీక్షల సంస్కరణలు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పని తీరును మెరుగుపరిచేందుకు ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్ సభ్యుడు అమృత్ లాల్ మీనా, ఆయన బృందంతో శుక్రవారం సచివాలయంలో సీఎస్ సంజయ్ జాజు, రాష్ట్ర ఉన్నతాధికారులు సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలవుతున్న రెసిడెన్షియల్ పాఠశాలల విద్యా విధానాన్ని అమృత్ లాల్ మీనా ప్రశంసించారు. రాష్ట్రంలో అమలవుతున్న ఈ విద్యా నమూనాను దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ అనుసరించవచ్చని అభిప్రాయపడ్డారు. పరీక్షల నిర్వహణలో పటిష్ట భద్రతరాష్ట్రంలో పరీక్షల నిర్వహణ సందర్భంగా పాటిస్తున్న భద్రతా విధానాలు, పారదర్శకత కోసం తీసుకుంటున్న చర్యలను అధికారులు టాస్క్‌ఫోర్స్ బృందానికి వివరించారు. ప్రధా నంగా మూడు కీలక విధానాలను అమలు చేస్తున్నట్లు తెలి పారు.

ఓఎంఆర్ షీట్ల భద్రత: పరీక్ష ప్రారంభానికి గంట ముందుగానే విద్యార్థులకు ఓఎంఆర్ షీట్లను అందజేస్తున్నారు.

క్యూఆర్ కోడ్ హాల్‌టికెట్లు: విద్యార్థుల గుర్తింపు, ధ్రువీకరణ, భద్రత కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత హాల్‌టికెట్ విధానాన్ని అమలు చేస్తున్నారు.



కమాండ్ కంట్రోల్ సెంటర్: పరీక్షల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించేందుకు ఇంటర్మీడియట్ బోర్డులో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షల్లో అక్రమాలను అరికట్టడం, భద్రతను బలోపేతం చేయడం, ప్రతి దశలో పారదర్శకతను నిర్ధారించేందుకు చేపట్టిన సాంకేతిక చర్యలను అధికారులు వివరించారు. వచ్చే నెలాఖరులో కేంద్రానికి నివేదికదేశవ్యాప్తంగా జాతీయ స్థాయి ప్రవేశ, పోటీ పరీక్షలను నిర్వహించే ఎన్‌టీఏలో సంస్కరణలు తీసుకురావడానికి కేంద్ర విద్యాశాఖ ప్రముఖ నిపుణులతో ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. పరీక్షల విధానంలో మార్పులు, సంస్థ పనితీరు మెరుగుదలపై వివిధ రాష్ట్రాల అభిప్రా యాలు, సూచనలను ఈ బృందం సేకరిస్తోంది. వచ్చే నెలాఖరులోగా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉన్నతాధికారులు యోగితా రాణా, క్రిస్టినా జోంగ్తు, టీఎస్‌సీహెచ్ఈ ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి, అదనపు కార్యదర్శి వి. సైదా తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత మత గ్రంథం కాదు.. సమగ్ర జీవన శాస్త్రం!

- న్యూరోసైన్స్ కోణంలో గీతా సందేశం నేటి తరానికి ఎంతో అవసరం:
- ఒత్తిడి, భయం, ఆందోళనలను జయించే శక్తి భగవద్గీతలో ఉంది..
- పుస్తకాలను తెలుగు, హిందీలోకి అనువదించాలని సూచన..
- 'భగవద్గీత ఇన్ ది లెన్స్ ఆఫ్ న్యూరోసైన్స్' ఆవిష్కరణ

హైదరాబాద్, నవంబర్ 13:



భగవద్గీత కేవలం ఒక మతానికి సంబంధించిన గ్రంథం కాదని, అది సమగ్ర జీవన శాస్త్రమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఆధునిక న్యూరోసైన్స్ కోణంలో భగవద్గీతలోని జీవిత సత్యాలను విశ్లేషిస్తూ ప్రముఖ వైద్యుడు డాక్టర్ శ్రీనాథన్ రచించిన పుస్తకాలు నేటి తరానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మాదాపూర్‌లోని స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్‌లో శుక్రవారం నిర్వహించిన 'భగవద్గీత ఇన్ ది లెన్స్ ఆఫ్ న్యూరోసైన్స్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అనారోగ్యంతో ఉన్నప్పటికీ రచయితను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వర్చువల్‌గా పుస్తకాలను ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు.

ఒత్తిడి, ఆందోళనలకు గీతా సందేశమే మార్గం

మన మెదడు, ఆలోచనలు, భావోద్వేగాలు, జ్ఞాపకశక్తి పని తీరును న్యూరోసైన్స్ ద్వారా విశ్లేషిస్తూ ఒత్తిడి, కోపం, భయం, ఆందోళనలను ఎలా నియంత్రించుకోవాలి? ఏకాగ్రతను ఎలా పెంచుకోవాలి? అనే అంశాలకు భగవద్గీత ద్వారా సమాధానాలు చూపించడం విశేషమని కిషన్ రెడ్డి అన్నారు. వేదాలు, భగవద్గీత ఎప్పటికీ ఆధునికమైనవేనని, భవిష్యత్తులోనూ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భగవద్గీతలోని 18 అధ్యాయాలు, 700 శ్లోకాలు మానవ జీవితంలోని అనేక సమస్యలకు మార్గ నిర్దేశం చేస్తాయని తెలిపారు. కురుక్షేత్రం కేవలం యుద్ధ భూమి మాత్రమే కాదని, ప్రతి మనిషి జీవితంలో ఎదురయ్యే ధర్మసంకటాలు, అంతర్గత సంఘర్షణలకు ప్రతీక అని వివరించారు.

కర్మయోగమే విజయానికి మార్గం

శ్రీకృష్ణుడు బోధించిన కర్మయోగ స్ఫూర్తితో ఫలితాన్ని ఆశించకుండా నిబద్ధతతో పనిచేయాలని కిషన్ రెడ్డి సూచించారు. సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన వెంకయ్య నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ కర్తవ్య నిర్వహణతో అత్యున్నత స్థాయికి ఎదిగారని ఉదహరించారు. తాను కూడా 1980లో ఎలాంటి పదవులను ఆశించకుండా సాధారణ విద్యార్థి కార్యకర్తగా బీజేపీలో చేరిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. రైతులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, గృహిణులు, కార్మికులు.. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు కుటుంబ ప్రయోజనాల కంటే ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ల భరోసా

హైదరాబాద్, నవంబర్ 13:
హైదరాబాద్ నగరంలోని ఆటోరిక్షా కార్మికులకు సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆటో డ్రైవర్ల కుటుంబాల కోసం ప్రత్యేకంగా 'ఆటో నగర్ కాలనీ' పేరుతో గృహ నిర్మాణ పథకానికి ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో హైదరాబాద్ క్యూర్ పరిధిలోని బండ్లగూడ, గంధంగూడ, పేట్‌బషీరాబాద్, జల్‌పల్లి/లక్ష్మిగూడ ప్రాంతాల్లో ఈ గృహ నిర్మాణ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఒక్కో ప్రాంతంలో 500 చొప్పున మొత్తం 2,000 ప్లాట్లు నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ. 220 కోట్ల అంచనా వ్యయాన్ని నిర్ణయించారు. ఆటోరిక్షా కార్మికుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ పథకంలో ఇళ్ల కేటాయింపు, ఆర్థిక సహాయం, అర్హత ప్రమాణాలకు సంబంధించి ఇప్పటికే అమల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు--టవర్స్ పథకం నిబంధనలే వర్తిస్తాయని మంత్రి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన స్థలాల లభ్యత, సాంకేతిక అంశాలు, భౌగోళిక అనుకూలతలను పరిశీలించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్), ఆర్థిక ప్రతిపాదనలు సిద్ధం చేయాలని హౌసింగ్ బోర్డు అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, పేద కుటుంబాల ఆత్మగౌరవానికి, ఆర్థిక భద్రతకు ప్రతీక అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ప్రభుత్వ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ వివిధ వర్గాల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక గృహ నిర్మాణ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఆటోరిక్షా కార్మికుల కోసం ఆటో నగర్ కాలనీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భరోసా కల్పించే వరకు ప్రభుత్వం కృషి చేస్తుందని, గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.

పెట్టుబడులు పెట్టండి.. అన్ని విధాలా సహకరిస్తాం

భారత్ సమ్మిట్‌లో పలు కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం

హైదరాబాద్, నవంబర్ 13:
తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసానిచ్చారు. శుక్రవారం హెచ్‌ఐసీసీ లో జరుగుతున్న భారత్ సమ్మిట్-2026లో భాగంగా ఆయన ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎలక్ట్రానిక్స్, ఐటీ/ఐటీఈఎస్, మినరల్స్, ఈఎస్ డీఎం మాన్యుఫ్యాక్చరింగ్, టెలికాం, మొబైల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఇంజినీరింగ్, అర్బన్ మొబిలిటీ, బ్యాటరీ సెల్ టెక్నాలజీ & ఎనర్జీ స్టోరేజ్, ట్రేడ్ ఫెసిలిటేషన్, సప్లై చైన్, ఫార్మాస్యూటికల్ మాన్యుఫాక్చరింగ్, వేస్ట్ టూ ఎనర్జీ తదితర రంగాలకు చెందిన పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వీరిలో టర్కీ, కెనడా, సౌత్ ఆఫ్రికా, యూకే, యూఎస్ఏ ప్రతినిధులు కూడా ఉన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు, పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న విస్తృత అవకాశాలు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అనుకూలమైన పారిశ్రామిక విధానాలను , వివిధ రంగాల్లో అందుబాటులో ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా వారికి మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఎలక్ట్రానిక్స్, తయారీ, ఔషధాలు, క్లీన్ ఎనర్జీ, బ్యాటరీ స్టోరేజ్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్, టెలికాం ఇంజినీరింగ్, ఫార్మా, ఐటీ/ఐటీఈఎస్ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు రాష్ట్రం అన్ని రకాలుగా అనుకూలమన్నారు. రాష్ట్రంలో తమ వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించడంతో పాటు ఇప్పటికే ఉన్న పరిశ్రమలను విస్తరించేందుకు ముందుకు రావాలని కోరారు. పెట్టుబడులను పరిశ్రమలుగా, పరిశ్రమలను ఉపాధి అవకాశాలుగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, టీజీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈవో అజిత్ రెడ్డి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

తెలంగాణ పెట్టుబడులకు అనుకూలమని

ప్రపంచానికి చాటడమే భారత్ సమ్మిట్ లక్ష్యం

విమర్శించారు. వారు వ్యతిరేకిస్తున్నది కాంగ్రెస్‌ను కాదని, తెలంగాణ ప్రజల ప్రయోజనాలనేనని వ్యాఖ్యానించారు.

గిగ్ వర్కర్ల సంక్షేమానికి చట్టం

గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వానికి తగిన ఆలోచన లేదని సీఎం విమర్శించారు. తెలంగాణలో గిగ్ వర్కర్ల చట్టాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ చేతుల మీదుగా గిగ్ వర్కర్ల పాలసీ అమలు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. భారత్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు వస్తున్నారని చెప్పారు.

రాహుల్ పర్యటనపై విమర్శలకు కౌంటర్

ప్రధాని నరేంద్ర మోదీ విదేశాలకు వెళ్లి ప్రసంగాలు చేయడం, అంతర్జాతీయ సదస్సులు నిర్వహించడం బీజేపీకి సరైనదిగా కనిపిస్తుందని, అదే రాహుల్ గాంధీ కార్యక్రమాలకు హాజరైతే విమర్శించడం ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీని బీజేపీ ఎందుకు వ్యతిరేకిస్తోందని నిలదీశారు. బీజేపీ వైఖరి నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అందరి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఉంటుందని, సుపరిపాలన కోసం రాజ్యాంగాన్ని గతంలో అనేకసార్లు సవరించుకున్నామని పేర్కొన్నారు. ప్రపంచ శాంతి, అంతర్జాతీయ సహకారం కోసం చర్చలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి విదేశీ ప్రతినిధి తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారుతారని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు విజ్ఞతతో వ్యవహరించాలని సూచించారు. తమ రాజకీయాల కోసం రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనను వ్యతిరేకించవద్దని కోరారు. ఢిల్లీలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ హాజరైనప్పుడు స్వాగతించారని, ఇప్పుడు భారత్ సమ్మిట్‌కు రాహుల్ గాంధీ వస్తుంటే విమర్శలు చేయడం ఎందుకని ప్రశ్నించారు.

సిద్దిపేటలో గులాబీ జెండా ఎగరేస్తాం..



ఆరోపణలు చేశారు.

మల్లన్నసాగర్ నిర్మాణంపై ప్రశ్నలు

మల్లన్నసాగర్ రిజర్వాయర్ సిస్మిక్ జోన్ లో ఉందని, నిర్మాణానికి ముందు ఎన్‌జీ ఆర్ఐ హెచ్చరించినప్పటికీ అప్పటి ఇరిగేషన్ మంత్రి పట్టించుకోలేదని కవిత ఆరోపించారు. రిజర్వాయర్ నిర్మాణంలో లోపాలు, లీకేజీలు బయటపడకుండా ఉండేందుకే హైదరాబాద్ తాగునీటి ప్రాజెక్టు కోసం జరుగుతున్న బ్లాస్టింగ్స్ అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శిం చారు.రూ.6 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టును రూ.9 వేల కోట్లకు పెంచారని ఆరోపించారు. నిర్వాసితులకు సరైన పరిహారం అందించలేదని, కొండపోచమ్మ సాగర్ నుంచి మల్లన్నసాగర్‌కు నీటిని తరలించే పనుల్లో డిజైన్లు మార్చడం వల్ల రూ.1,700 కోట్ల అదనపు వ్యయం జరిగిందని పేర్కొన్నారు.

నిమ్స్‌లో రూ.100 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణ

ఆరోగ్యశాఖ మంత్రిగా హరీశ్ రావు పనిచేసిన సమయంలో నిమ్స్ ఆసుపత్రిలో రూ.100 కోట్ల అవినీతి జరిగిందని కవిత ఆరోపించారు. ఆసుపత్రి ఉద్యోగుల నుంచి ఈ వ్యవహారానికి సంబంధించిన ఆధారాలు అందాయని తెలిపారు.గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించకుండానే రూ.25 కోట్లను ఇతర ఖాతాలకు మళ్లించారని ఆరోపించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన సమావేశాల మినిట్స్, ఇతర వివరాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నెల 19న సిద్దిపేటకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిమ్స్ వ్యవహారంపై విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

కొండపోచమ్మ సాగర్‌లోనూ అక్రమాల ఆరోపణలు

కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులో టన్నెల్ నిర్మాణానికి బదులుగా కాలువ నిర్మాణం చేపట్టి రూ.1,700 కోట్ల అదనపు వ్యయానికి కారణమయ్యారని కవిత ఆరోపించారు. ఈ వ్యవహారంలో అప్పటి ఈఎన్‌సీ మురళీధర్‌తో పాటు ఇద్దరు ఇంజనీర్లపై కేసులు నమోదయ్యాయని గుర్తుచేశారు.అవినీతికి పాల్పడిన ఏజెన్సీల నుంచి సొమ్ము రికవరీ చేయాలని విజిలెన్స్ నివేదిక ఇచ్చినా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

బొగ్గు, భూముల వ్యవహారాలపై విమర్శలు

సిద్దిపేటలోనూ హరీశ్ రావు అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించారని కవిత ఆరోపించారు. బొగ్గు డంపింగ్ యార్డుల పేరుతో అనుమతులు తీసుకుని, మహారాష్ట్ర నుంచి బొగ్గు తెస్తామని చెప్పి సింగరేణి నుంచి అక్రమంగా సరఫరా చేస్తున్నారని ఆరోపించారు.సిద్దిపేటలో రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చేలా పట్టణం వెలుపలకు తరలించారని, వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల విషయంలోనూ అక్రమాలు జరిగాయని విమర్శించారు.

అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలి.

తెలంగాణ ఉద్య మంలో 1,200 మంది అమరులైతే వారిలో 600 కుటుంబాలకే సాయం అందించారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారి ఆస్తులు వందల కోట్లకు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. హరీశ్ రావు 2004, 2023 ఎన్నికల అఫిడవిట్లలో పేర్కొన్న ఆస్తుల వివరాల మధ్య వ్యత్యాసాలపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కుటుంబంలో సభ్యురాలిగా ఉన్నప్పటికీ, ఆ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిలో తనకు ఎలాంటి భాగస్వామ్యం లేదని కవిత స్పష్టం చేశారు.తనకు లేదా కుటుంబ సభ్యులకు కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో ఒక్క ఎకరం భూమి కూడా లేదని తెలిపారు. తన అఫిడవిట్‌లో వెల్లడించిన ఆస్తుల కంటే అదనంగా ఏమైనా ఉన్నట్లు నిరూపిస్తే ప్రభుత్వానికి రాసిస్తానని వ్యాఖ్యానిం చారు.అధికారంలోకి వస్తే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాంకాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఉమ్మడి మెదక్ జిల్లాలో లక్ష ఎకరాలకే నీరు అందుతోందని కవిత పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపిం చారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు ఉచిత విద్య, మెరుగైన ఉచిత వైద్యం అంది స్తామని తెలిపారు. పాంచజన్యం పేరుతో ఐదు ప్రధాన అంశాలను ప్రాధాన్యతగా తీసుకున్నామని చెప్పారు.సిద్దిపేటలో మున్సిపల్ ఎన్నికల నుంచే తమ రాజకీయ పోరాటం ప్రారంభమవుతుందని, ప్రజలు తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.పార్టీ కార్యాలయా నికి భూమిపూజసిద్దిపేటకు చేరుకున్న కవితకు పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. తొలుత కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రంగధాంపల్లి చౌరస్తాలో పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు.అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి, సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేశారు. అనంతరం జానుల్లా షా దర్గాలో చాదర్ సమర్పించారు.

తెలంగాణలో ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా

నవంబర్ 19 నుంచి 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' నమోదు ప్రక్రియ ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 13:

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' అమలుకు సిద్ధమైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకం కోసం నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల నమోదు ప్రక్రియ ప్రారంభమవు తుందని వెల్లడించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన భట్టి విక్రమార్క.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా కల్పించాలని నిర్ణయించినట్లు చెప్పారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండాలన్నదే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.ఈ పథకం కింద ప్రతి కుటుంబంలోని ఒక సంపాదించే వ్యక్తికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పిస్తామని తెలిపారు. కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని కుటుంబాలూ అర్హులేనని స్పష్టం చేశారు. గతంలో అమలైన కొన్ని బీమా పథకాలు నిర్దిష్ట శాఖలు, వర్గాలకే పరిమితమయ్యాయని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా మాత్రం అన్ని కుటుంబాలకూ వర్తించేలా రూపొందించామని పేర్కొన్నారు.కుటుంబంలో ఒక్కరే సంపాదించే వ్యక్తి ఉంటే వారికే బీమా వర్తిస్తుందని, ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదించే వ్యక్తులు ఉంటే వారిలో ఎవరికి బీమా కల్పించాలనేది కుటుంబమే నిర్ణయించుకోవచ్చని భట్టి తెలిపారు. బీమా మొత్తానికి ఒకరిని లేదా పలువురిని నామినీలుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని, ఒక్కో నామినీకి ఎంత శాతం చెల్లించాలనేది కూడా కుటుంబ సభ్యులే నిర్ణయించుకోవచ్చని వివరించారు.నవంబర్ 19 నుంచి గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ఏకకాలంలో విస్తృత స్థాయిలో నమోదు ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బీమా పొందే వ్యక్తి పేరు, నామినీల వివరాలను నమోదు చేసే సమయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఫారంలో వివరాలు నింపిన అనంతరం సదరు కుటుంబానికి వాటిని చదివి వినిపించి, అన్నీ సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే బీమా పొందే వ్యక్తి సంతకం తీసుకోవాలని స్పష్టం చేశారు.పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నవంబర్ 17, 18 తేదీల్లో గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. నమోదు కేంద్రాలు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారనే వివరాలను ముందుగానే ప్రజలకు తెలియజేయాలని, సామాజిక మాధ్యమాలతో పాటు అన్ని రకాల ప్రచార మాధ్యమాలను వినియోగించాలని అధికారులను ఆదేశించారు.



మహిళలకు భారీ రాయితీ..

- 15 రోజుల ఛార్జీతో నెలరోజుల బస్ ప్రయాణం!
- ఎంఎస్‌టీ పాస్‌లపై 9 ప్రత్యేక సౌకర్యాలు ప్రకటించిన టీజీఎస్ ఆర్టీసీ



హైదరాబాద్, నవంబర్ 13:

నిత్యం బస్సుల్లో ప్రయాణించే మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) శుభవార్త అందించింది. నెలవారీ సీజన్ టికెట్ల (ఎంఎస్‌టీ)పై తొమ్మిది రకాల అదనపు సౌక ర్యాలు, రాయితీలను ప్రకటించింది. ఈ కొత్త నిబంధనలు నవంబర్ 14, శనివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ముఖ్యంగా మహిళలు 15 రోజుల ఛార్జీ చెల్లించి నెలరోజుల ప్రయాణ ప్రయోజనం పొందేలా ప్రత్యే క రాయితీ కల్పించింది. ఎంఎస్‌టీ జారీకి ఇప్పటివరకు ఉన్న దూర పరిమితిని సంస్థ పూర్తిగా తొలగించింది. నిర్దేశిత రూట్, ఛార్జీల నిబంధనలకు అనుగుణంగా ఎంత దూరానికైనా నెలవారీ సీజన్ టికెట్ పొందవచ్చు. పాస్ ధర తగ్గించేందుకు టోల్ ప్లాజా ఛార్జీలను 25 రోజులకు బదులుగా 20 రోజులకు మాత్రమే లెక్కించనున్నారు. సాధారణ ప్రయాణికుల కోసం డీలక్స్ ఎంఎస్‌టీని కూడా ప్రవేశపెడుతున్నారు. ఈ పాస్‌తో ఇ-డీలక్స్ బస్సుల్లోనూ ప్రయాణించవచ్చు. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, కరీంనగర్ నగరాల్లో నడిచే అన్ని కేటగిరీల సిటీ బస్సుల్లో ఎంఎస్‌టీ పాస్‌దారులు ఆదివారాల్లో ఉచితంగా ప్రయా ణించవచ్చు. అయితే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ సర్వీసులకు, ఇతర ప్రభుత్వ సెలవు దినాలకు ఈ సౌకర్యం వర్తించదు. ప్రతి ప్రయాణానికి అదనంగా రూ.20 చెల్లించి కాంబి టికెట్ తీసుకుంటే పల్లెవెలుగు ఎంఎస్‌టీ దారులు ఎక్స్‌ప్రెస్, ఇ-ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించవచ్చు. ఎక్స్‌ప్రెస్ ఎంఎస్‌టీదారులు డీలక్స్, ఇ-డీలక్స్ బస్సుల్లోనూ ప్రయాణించే అవకాశం ఉంటుంది. అయితే పల్లెవెలుగు పాస్‌దారులకు డీలక్స్, ఇ-డీలక్స్ బస్సుల్లో ప్రయాణానికి అనుమతి ఉండదు. తమకు కేటాయించిన రూట్ కాకుండా రాష్ట్రంలోని ఇతర మార్గాల్లో ప్రయాణించే ఎంఎస్‌టీదారు లకు సూపర్ లగ్జరీ, ఆపై కేటగిరీ బస్సుల బేసిక్ టికెట్ ఛార్జీపై 10 శాతం తగ్గింపు కల్పించనున్నారు. రెండు నెలల ఎంఎస్‌టీ కొనుగోలు చేసేవారికి అదనపు రుసుము లేకు ండా మరో ఐదు రోజుల వ్యాలిడిటీ, మూడు నెలల పాస్ తీసుకునేవారికి మరో పది రోజుల వ్యాలిడిటీ ఇవ్వను న్నారు. మహిళా ప్రయాణికులకు అత్యంత ప్రయోజనం చేకూర్చేలా టోల్ ఛార్జీలతో సహా ఎంఎస్‌టీ ఛార్జీలను 20 రోజులకు బదులుగా కేవలం 15 రోజులకు మాత్రమే లెక్కించనున్నారు. దీంతో నెలవారీ పాస్‌పై మహిళలకు గణనీయమైన ఆదా కలగనుంది.'టీజీఎస్ ఆర్టీసీతో ప్రయా ణించండి.. మరింత ఆదా చేయండి' అనే నినాదంతో ఈ సౌకర్యాలను అందుబాటులోకి తెస్తున్నట్లు సంస్థ తెలిపింది. విద్యార్థులు, ఉద్యోగులు, నిత్య ప్రయాణికులు ఈ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం కోరింది.

రబీ సాగు కార్యాచరణ ప్రణాళికపై ప్రత్యేక దృష్టి



- ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- ప్రభుత్వ పాఠశాలలు, యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణాలపై ప్రత్యేక పర్యవేక్షణ

హైదరాబాద్, నవంబర్ 13:

రాష్ట్రంలో రాబోయే రబీ పంటల సాగుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి జిల్లాలో స్థానిక వాతా వరణం, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకుని అనువైన పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు.శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి సీనియర్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయం, ఉద్యానవన శాఖ, సూక్ష్మ సేద్యం, కూరగాయలు, పప్పుధాన్యాల సాగు, ధాన్యం కొనుగోళ్లు, భూసేకరణ సమస్యలు, పాఠశాల విద్యా కార్యక్రమాలపై సమీక్షించారు.ఈ సం దర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఇచ్చిన ఆదేశా లు, ప్రభుత్వ ప్రాధాన్యతలను సీఎస్ వివరించారు. కలెక్టర్లు తమ జిల్లాలకు టీమ్ లీడర్లుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థా యిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్య తకు అనుగుణంగా పంటలను ఎంపిక చేయాలని సీఎస్ సూచిం చారు. రబీకి అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేసి రైతు లకు సకాలంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కూరగా యలు, పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను గరిష్టంగా వినియోగించుకోవాలని తెలిపారు. సాగు విస్తీర్ణం, ఉత్పాదకత పెంచేందుకు సూక్ష్మ సేద్యం, ముఖ్యంగా బిందు సేద్యం విధానాన్ని విస్తరించాలని పేర్కొన్నారు.ధాన్యం కొను గోళ్లు సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భూసేకరణకు సంబం ధించిన సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని సూచిం చారు. జిల్లా కలెక్టర్లు తరచూ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యా కార్యక్రమాల అమలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయా లు, బోధనా ప్రమాణాలను పరిశీలించాలని సంజయ్ జాజు సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో పారిశుద్ధ్య పనులు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని తెలిపారు.వీబీ-జీ రామ్ జీ కార్యక్రమం విస్తరణకు అవ సరమైన చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన ప్రాధాన్య తలకు అనుగుణంగా ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిని కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నిర్మాణ రంగంలోనూ శుద్ధి జలాల వినియోగానికి శ్రీకారం



- మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలో తొలిసారిగా ఎస్టీపీ నీటి వినియోగం
- గ్రీన్ వాటర్ ట్యాంకర్లను ప్రారంభించిన ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి
- శుద్ధి జలాల వినియోగానికి ముందుకొచ్చిన తొలి సంస్థగా వాసవి గ్రూప్
- మూడు ఎస్టీపీల నుంచి రోజుకు 56 లక్షల లీటర్ల నీరు అందుబాటులోకి
- నిర్మాణ పనులకు తాగునీరు, భూగర్భ జలాలకు బదులుగా శుద్ధి జలాల వినియోగం

హైదరాబాద్, నవంబర్ 13:

హైదరాబాద్‌లో తాగునీటి సంరక్షణ, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా జలమండలి మరో కీలక ముందడుగు వేసింది. నిర్మాణ రంగంలోనూ ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించే కార్యక్రమాన్ని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో తొలిసారిగా ప్రారంభించింది.వాసవి ఆనంద నిలయం నిర్మాణ ప్రాంగణంలో శుక్రవారం ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి గ్రీన్ వాటర్ ట్యాంకర్లను ప్రారంభించారు. ఈ విధానంలో శుద్ధి జలాలను వినియోగించేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన తొలి నిర్మాణ సంస్థగా వాసవి గ్రూప్ నిలిచింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాబోయే వేసవిలో నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని నిర్మా ణ పనులకు తాగునీరు, భూగర్భ జలాలను వినియోగిం చకుండా టెర్షియరీ శుద్ధి జలాలనే ఉపయోగించాలని సూచి ంచారు. అన్ని నిర్మాణ సంస్థలు ఈ విధానాన్ని పాటించేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమానికి ముందుకొచ్చిన వాసవి గ్రూప్ ను అభినందించారు.జలమండలి మల్కాజిగిరి రీజియన్ ఈడీ ఎస్. పంకజ మాట్లాడుతూ.. నిర్మాణ ప్రాంగణాల్లో కాంక్రీట్ క్యూరింగ్, దుమ్ము నియంత్రణ, శుభ్రపరిచే పను లకు మాత్రమే శుద్ధి జలాలను వినియోగించాలని సూచిం చారు. నీటి వినియోగాన్ని పర్యవేక్షించేందుకు ఎంఎంసీ ఏసీపీలు, జలమండలి డీజీఎంలతో సంయుక్త బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎంఎంసీ పరిధిలోని సరూర్‌నగర్, పటేల్ చెరువు, సఫిల్‌గూడ ఎస్టీపీల నుంచి రోజుకు మొత్తం 5.60 ఎంఎల్‌డీ (56 లక్షల లీటర్లు) టెర్షియరీ శుద్ధి జలాలు అందుబాటులో ఉన్నాయని అధికా రులు తెలిపారు. ఇందులో సరూర్‌నగర్, పటేల్ చెరువు ఎస్టీపీల నుంచి 2.50 ఎంఎల్‌డీ చొప్పున, సఫిల్‌గూడ ఎస్టీపీ నుంచి 0.60 ఎంఎల్‌డీ నీరు లభ్యమవుతుందని వివరించారు.ఈ శుద్ధి జలాలను జలమండలి ఉచితంగా అందిస్తుందని, వినియోగదారులు రవాణా ఖర్చులు మాత్ర మే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. నిర్మాణ సంస్థలు తమ ట్యాంకర్లను గ్రీన్ వాటర్ ట్యాంకర్లుగా నమోదు చేసుకోవచ్చని, లేదా డయల్-ఎ-గ్రీన్ ట్యాంకర్ సేవ ద్వారా బుక్ చేసుకోవచ్చని సూచించారు. మరిన్ని వివరాలకు 155313 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో జలమండలి డైరెక్టర్ బి. నారాయణ, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, ఎంఎంసీ, జలమండలి అధికారులు, వాసవి గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి రైల్వే సెక్షన్‌ను ప్రధాని మోదీ ప్రారంభించాలి

- సబర్బన్ ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూర్ విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 13: మల్కాజిగిరి పునరాభివృద్ధి పనులు పూర్తయిన నేపథ్యంలో రైల్వే సెక్షన్‌ను వెంటనే ప్రారంభించాలని సబర్బన్ ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. గత రెండేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు పూర్తయినందున వాటిని ప్రయాణి కులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. తెలంగాణ పర్యటనకు ప్రధానమంత్రి వచ్చినప్పుడు మల్కాజిగిరి సెక్షన్ నుంచి లేదా వీలైన మరో ప్రాంతం నుంచి ఈ సేవలను ప్రారంభించాలని నూర్ తన లేఖలో కోరారు. ఈ రైల్వే సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ప్రయాణికులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

అందుబాటు ధరల్లో నాణ్యమైన ఇళ్లు నిర్మించాలి: మంత్రి నారాయణ



అమరావతి, నవంబర్ 13 : రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన ఇళ్ల నిర్మాణానికి బిల్డర్లు, డెవలపర్లు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విశాఖపట్నంలోని గాదిరాజు ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న నరేడ్కో ప్రాపర్టీ షో--2026కు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ నిర్మాణ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ప్రాజెక్టులు, గృహ నిర్మాణ నమూనాలను పరిశీలించారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులతో రియల్ ఎస్టేట్ రంగంలో వస్తున్న నూతన విధానాలపై చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు నిర్మాణ రంగం, దాని అనుబంధ రంగాల్లో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఈ రంగం అభివృద్ధికి అవసరమైన విధానపరమైన మార్పులు, సంస్కరణలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.బిల్డర్లు కేవలం నిర్మాణాలకే పరిమితం కాకుండా కొనుగోలుదారుల అవసరాలను గుర్తించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, మౌలిక సదుపాయాలు, కొనుగోలుదారుల సౌకర్యాలు, విశ్వసనీయతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని, అవసరమైన సహకారం కోసం తనను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.విశాఖపట్నంలో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ జరుగుతున్న సమయంలోనే నరేడ్కో ప్రాపర్టీ షో నిర్వహించడం సంతోషకరమని మంత్రి పేర్కొన్నారు. పెట్టుబడుల సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పిస్తూ పారిశ్రామిక, నిర్మాణ, రియల్ ఎస్టేట్ రంగాల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తున్నామని మంత్రి నారాయణ వివరించారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కూటమి ప్రభుత్వం

- 2027 మే 9 నుంచి కుప్పం టు ఇచ్ఛాపురం వరకు బీసీవై ప్రజా యాత్ర
- బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్‌ల

అమరావతి, నవంబర్ 13 : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించకుండా, అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.మంగళగిరిలో మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలు, బీసీలకు ఇచ్చిన హామీల అమలుపై తన అభిప్రాయాలను వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలను టీడీపీ ప్రభుత్వం తమ పార్టీ నియామకాలు, నామినేటెడ్ పదవుల భర్తీ తరహాలో మార్చేసిందని విమర్శించారు. గతంలో 2021లో అప్పటి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని ఆరోపించారు.బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోవడంలో విఫలమైందని రామచంద్ర యాదవ్ అన్నారు. బీసీలకు రాజకీయంగా న్యాయం జరగాలంటే వారి హక్కులు, ప్రాతినిధ్యం విషయంలో స్పష్టమైన విధానాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా బీసీవై రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాన రాజకీయ పార్టీల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీసీవై పార్టీ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో బీసీవై పార్టీ అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 2027 మే 9 నుంచి రాష్ట్రవ్యాప్త ప్రజా యాత్ర ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటం సాగించేందుకు 2027 మే 9వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా యాత్ర చేపట్టనున్నట్లు బోడె రామచంద్ర యాదవ్ ప్రకటించారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు సాగే ఈ యాత్రలో ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కులు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలను యాత్రలో ప్రధానంగా ప్రస్తావిస్తామని తెలిపారు.

విజయసాయిరెడ్డి కొత్త పార్టీపై స్పందన

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి నవంబర్ 11న కొత్త పార్టీ ప్రారంభించిన అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు రామచంద్ర యాదవ్ స్పందించారు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో తనకు తగిన గౌరవం, అవకాశాలు లభించలేదనే కారణంతోనే సొంత పార్టీ ఏర్పాటు చేసుకున్నట్లు విజయసాయిరెడ్డి గతంలో చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు.

రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాకుండా వ్యక్తిగత కారణాలతోనే ఆయన కొత్త పార్టీ ఏర్పాటు చేసినట్లు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అది ప్రజా ఎజెండా కంటే వ్యక్తిగత ఎజెండాకే ప్రాధాన్యతనిస్తోందని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీసీవై పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని బోడె రామచంద్ర యాదవ్ స్పష్టం చేశారు.

న్యాయమూర్తుల పోస్టులే ఖాళీ..

- రాత్రి కోర్టుల ప్రయోగాలెందుకు?
- ముందుగా న్యాయవ్యవస్థలో ఖాళీలను భర్తీ చేయాలి:
- సీపీఐ నేత కే.నారాయణపీలో రాత్రి కోర్టుల నిర్వహణ ప్రతిపాదనపై ప్రశ్నలు..
- పని వేళలు పెంచడం సరికాదని వ్యాఖ్య

అమరావతి, నవంబర్ 13 :ప్రజలకు సత్వర న్యాయం అందించాలంటే ముందుగా న్యాయవ్యవస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సీపీఐ నేత కే. నారాయణ సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాత్రి కోర్టుల నిర్వహణకు ప్రభుత్వం చేస్తున్న ప్రతిపాదనపై ఆయన పలు ప్రశ్నలు సంధిం చారు. న్యాయవ్యవస్థలో మౌలిక సమస్యలను పరిష్కరించకుండా కోర్టుల పని వేళలను పొడిగించడం, పదవీ విరమణ చేసిన న్యాయ మూర్తులతో రాత్రి కోర్టులు నిర్వహించడం ద్వారా ఆశించిన ఫలి తాలు సాధ్యమవుతాయా అని ప్రశ్నించారు.న్యాయమూర్తుల పోస్టుల్లో 15.7 శాతం ఖాళీలు అందుబాటులో ఉన్న అధికారిక గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో మొత్తం 875 న్యాయమూర్తుల పోస్టులకు గాను 738 మంది మాత్రమే పనిచేస్తున్నారని నారాయణ తెలిపారు. మరో 137 పోస్టులు ఖాళీగా ఉన్నా యని, ఇది మొత్తం పోస్టుల్లో సుమారు 15.7 శాతమని పేర్కొన్నారు.కోర్టు సిబ్బంది పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందన్నారు. 2022 నాటి హైకోర్టు వార్షిక నివేదిక ప్రకారం మంజూరైన 11,223 సిబ్బంది పోస్టుల్లో 4,367 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరిం చారు. అయితే ఇవి 2022 నాటి గణాంకాలని, ప్రస్తుత ఖాళీల వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని కోరారు.పబ్లిక్ ప్రాసిక్యూషన్ విభాగంలోనూ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. న్యాయమూర్తులు, మేజిస్ట్రేట్లు, కోర్టు సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తగినంత మంది లేకుండా న్యాయ ప్రక్రియను వేగవంతం చేయ డం ఎలా సాధ్యమని ప్రశ్నించారు.ముందస్తు నియామకాల ప్రణాళిక ఏది?ప్రతి ఉద్యోగి పదవీ విరమణ తేదీ ఉద్యోగంలో చేరినప్పుడే అధికారికంగా నమోదవుతుందని నారాయణ గుర్తుచేశారు. ఏటా ఎంతమంది న్యాయమూర్తులు, మేజిస్ట్రేట్లు, ఇతర సిబ్బంది పదవీ విరమణ చేయబోతున్నారో ప్రభుత్వానికి ముందుగానే తెలుసని అన్నారు.అలాంటి పరిస్థితుల్లో రాబోయే ఖాళీలను ముందుగానే అంచనా వేసి, నియామక ప్రక్రియ ప్రారంభించి, పోస్టులు ఖాళీ కాకముందే భర్తీ చేసే ప్రణాళిక రూపొందించలేరా అని ప్రశ్నించారు. ప్రజలపై అదనపు భారం మోపొద్దున్యాయవ్యవస్థలో ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిపై అదనపు పని భారం మోపడం సమం జసం కాదని నారాయణ అన్నారు. ప్రభుత్వం తన పరిపాలనా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకుండా ప్రజలు, న్యాయవాదులు, న్యాయవ్యవస్థ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం తగదని పేర్కొన్నారు.రాత్రి కోర్టుల పేరుతో కొత్త ప్రయోగాలు చేయడం కంటే ముందుగా న్యాయవ్యవస్థలోని ఖాళీలను భర్తీ చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన సూచించారు.

జానయ్యకు అండగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు.. ఆరోపణలకు ఆధారాలేవి?

- బీసీ వీసీపై కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారంటూ సంఘాల నేతల ఆగ్రహం
- డీజీపీని కలిసి ఫిర్యాదు చేయాలని నిర్ణయం..
- రెండు మూడు రోజుల్లో నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడి..
- ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యకు సామాజిక సంఘాల మద్దతు



హైదరాబాద్, నవంబర్ 13:

ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యపై వస్తున్న ఆరోపణలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నేతలు తీవ్రంగా ఖండించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. జానయ్యకు అండగా నిలుస్తామని, ఆరోపణల వెనుక ఉన్న వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తామని ప్రకటించారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్వర్యంలో 'బీసీలు పరిపాలించొద్దా? బీసీ వీసీ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యపై జరుగుతున్న కుట్రలు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, మాల మహానాడు జాతీయ నాయకుడు, ఓయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ మానవ తారాయ్ తదితరులు హాజరయ్యారు.బీసీ నాయకత్వాన్ని అడ్డుకు నే కుట్రలు చేస్తున్నారని ఆరోపణజాజుల శ్రీనివాస్ గౌడ్ మా ట్లాడుతూ.. మహిళలను గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమని, మహిళల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవభావంతో ఉండా లని అన్నారు.అయితే మహిళల పేరుతో ఉన్నత పదవుల్లో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకు ని, వారిని పదవుల నుంచి తొలగించేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.1964 నుంచి ఇప్పటివరకు అగ్రి కల్చర్ యూనివర్సిటీలో 14 మంది వైస్‌ఛాన్సలర్లు నియమి తులయ్యారని, తొలిసారిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యకు అవకాశం దక్కిందని తెలిపారు. ఈ నియామకాన్ని జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు ఆయనపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.బీసీలు ఉన్నత పదవు లను సమర్థంగా నిర్వహించలేరనే భావనను సమాజంలో కల్పిం చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీలో సంస్కరణలు తీసుకొచ్చారని వెల్లడిజానయ్య వైస్‌ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలోనే అగ్రికల్చర్ యూనివర్సిటీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.యూనివర్సిటీ ర్యాంకింగ్ 37వ స్థానం నుంచి 17వ స్థానానికి చేరిందని పేర్కొన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీల పిల్లలకు వ్యవసాయ విద్య అందించాలనే లక్ష్యంతో 15 శాతం రిజర్వేషన్ కల్పించారని చెప్పారు.యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకున్నారని, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల బదిలీల్లో పారదర్శకత పాటించారని తెలిపారు. అలాగే కార్పొరేట్ కాలేజీల్లో రూ.10 లక్షలుగా ఉన్న ఫీజును రూ.5 లక్షలకు తగ్గించే చర్యలు చేపట్టారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వ్యవసాయ విద్య అందుబాటులోకి తీసు కువచ్చేందుకు కృషి చేశారని వివరించారు.65 ఏళ్ల ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును పెంచకుండా నిలువరించారని పేర్కొ న్నారు. ఇలాంటి సంస్కరణలు చేపట్టిన వీసీపై కొందరు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.డీజీపీకి ఫిర్యాదు.. నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటుమాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ.. జానయ్యపై ఆరోపణలు చేస్తున్న వ్యక్తుల నిబద్ధత ను కూడా పరిశీలించాలని అన్నారు. 64 ఏళ్ల వయసున్న వ్యక్తిపై ఉన్న ఫ్పుడు వారిని లక్ష్యంగా చేసుకునే ప్రయత్నాలు జరుగు తున్నాయని ఆరోపించారు.ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యకు మాదిగ సమాజం అండగా ఉంటుందని, ఇతర సామాజిక సంఘాలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని తెలి పారు. యూనివర్సిటీ ఉద్యోగులపై మానవతారాయ్ వ్యాఖ్యలు మాల మహానాడు జాతీయ నాయకుడు, ఓయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ మానవతారాయ్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో ఉన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో తెలంగాణ ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.జానయ్యపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీతేజ, ఆమెకు మద్దతు పలుకుతున్న ఉద్యోగులపై ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యోగుల హక్కులను కాపాడాలని, ఈ వ్యవహారంపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరపాలని కోరారు.పలువురు సంఘాల నేతలు పాల్గొన్నారుఈ సమావేశంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు డాక్టర్ శ్రీనివాస్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్ గౌడ్, బీసీ మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రాధారాణి, భిక్షపతి, పిట్ల శ్రీధర్, కాటేపల్లి వీరస్వామి, కేవీ గౌడ్, మూడపత్ భిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ఒప్పందాల అమలుపై ఏటా ఆడిట్ రిపోర్ట్

- పెట్టుబడులు వేగంగా కార్యరూపం దాల్చేలా నిరంతర పర్యవేక్షణ
- 2024 జూన్ నుంచి వచ్చిన పెట్టుబడులకు చట్టపరమైన రక్షణ
- పరిశ్రమల అనుమతులకు సెల్ఫ్ సర్టిఫికేషన్...రియల్ టైమ్‌లో క్లియరెన్స్
- మొత్తం రూ.32.49 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర పెట్టుబడి ప్రతిపాదనలు
- 25 సెక్టోరల్ పార్కుల ఏర్పాటు...ఎంఎస్ఎంఈలకు మరింత ప్రోత్సాహం
- టెక్నాలజీ అర్థం కాకుండా విమర్శించేవాళ్లు ముందు నేర్చుకోండి
- మీడియాతో సీఎం చంద్రబాబు

అమరావతి, నవంబర్ 13 :

పారిశ్రామిక పెట్టుబడుల ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చేలా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. కుదుర్చుకున్న ఎంఓ యూల అమలు పురోగతిపై ప్రతి ఏడాది ఆడిట్ రిపోర్ట్ విడుదల చేస్తామని ప్రకటించారు. 2024 జూన్ నుంచి రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులకు రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకువస్తామని, ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను రూపొందించి కేంద్రం ఆమోదానికి పంపుతామని తెలి పారు. విశాఖపట్నంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ముగింపు సందర్భంగా శుక్రవా రం నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు అనుమతుల ప్రక్రియను మరింత సరళతరం చేస్తున్నామని ఈ సందర్భంగా ముఖ్య మంత్రి తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు వేస్తున్నా మని చెప్పారు. సెల్ఫ్ సర్టిఫికేషన్‌తోనే ప్రక్రియ ప్రారంభిం చేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన అనుమతులను రియల్ టైమ్‌లో అందిస్తున్నామని వెల్లడించారు. ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.

అమలులోకి ఎస్క్రో ఖాతా.. పారిశ్రామిక ప్రోత్సాహకాల చెల్లింపుల్లో విశ్వసనీయత, పారదర్శకత ఉండేలా ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. ఈ ఖాతా నవం బర్ 12 నుంచి అమల్లోకి వచ్చిందని చెప్పారు. ఎంఎస్ఎం ఈలకు అందించే ప్రోత్సాహకాలను కూడా ఇదే ఖాతా ద్వా రా చెల్లిస్తామని వెల్లడించారు. 2024 జూన్ నుంచి తాజా సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ముందు వరకు రాష్ట్రానికి 714 ప్రాజెక్టులకు సంబంధించి రూ.22.60 లక్షల కోట్ల పెట్టు బడి ప్రతిపాదనలు వచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. వీటి ద్వారా 19.3 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉందన్నారు. వీటిలో 526 ప్రాజెక్టులకు భూమి, ప్రోత్సాహకాల ఆమోదం లభించిందని, రూ.17.10 లక్షల కోట్ల పెట్టుబడితో 12.9 లక్షల ఉద్యోగాలకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఇప్పటివరకు 303 ప్రాజెక్టులు నిర్మాణం ప్రారంభం, నిర్మాణానికి సిద్ధమైన దశకు చేరుకు న్నాయని...వీటి విలువ రూ.7.30 లక్షల కోట్లు కాగా, 7.7 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉందన్నారు. సమ్మిట్‌కు ముందు ఐదు దేశాల్లో, అలాగే దేశంలోని ఆరు నగరాల్లో మొత్తం 11 పెట్టుబడి రోడ్‌షోలు నిర్వహించా మని తెలిపారు. విశాఖలో ఏఐ, డేటా సెంటర్లు, కాకినా డలో సముద్ర ఆధారిత పరిశ్రమలు, అమరావతిలో క్వాం టమ్, అనంతపురంలో రక్షణ రంగం, తిరుపతిలో ఎలక్ట్రాని క్స్‌పై ప్రాంతీయ సదస్సులు నిర్వహించామన్నారు. అక్టోబర్ 7 నుంచి 26 వరకు జరిగిన ప్రాంతీయ సదస్సుల్లో 194 ఒప్పందాలు కుదిరాయని, వీటి విలువ రూ.86,522 కో ట్లు కాగా, 1,47,951 ఉద్యోగాలకు అవకాశం ఉంద న్నారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరిగిన ప్రధాన సదస్సులో 109 ఒప్పందాలు కుదిరాయని, రూ.9,02,434 కోట్ల పెట్టుబడులతో 2,00,358 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడిందని వివరించారు. ప్రాంతీయ సదస్సులు, ప్రధాన సదస్సు కలిపి 303 కొత్త ఒప్పందాలు, సుమారు రూ.9,88,957 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు, 3,48,309 ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. దీంతో 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల విలువ రూ.32.49 లక్షల కోట్లకు చేరిందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వంపై, పారిశ్రామిక విధానాలపై ఉన్న విశ్వసనీయత కారణంగానే కియా సంస్థ మరో ప్లాంటు విస్తరణకు ముందుకొచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. విశ్వసనీయత అనేది రాత్రికి రాత్రే రాదని, దశాబ్దాల కృషి వల్లే వస్తుందన్నారు. రూ.18,878 కోట్ల పెట్టుబడితో పెనుకొండ ప్లాంటు వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని రెండు లక్షల వాహనాల మేర పెంచేందుకు కియా ముందుకొచ్చిందని, దీని ద్వారా అదనంగా 12 వేల ఉద్యోగాలకు అవకాశం ఉందని చెప్పారు. గతంలో కియా సంస్థకు భూమి, నీరు అందించడం ద్వారా పరిశ్రమ ఏర్పాటుకు సహకరించామని, ఇప్పుడు ఆ సంస్థ ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ విధానాలతో పారిశ్రామిక ప్రగతి

గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల పారిశ్రామిక రంగంలో ప్రభావవంతమైన మార్పు కనిపిస్తోందని సీఎం అన్నారు. రాష్ట్రంలో 25 సెక్టోరల్ పార్కులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడంతో పాటు భారీ పరిశ్రమలకు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఎంఎస్ఎంఈలకు మద్దతు అందిస్తామని, వివిధ రంగాలకు ఉపయోగపడేలా కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. భూములు తీసుకుని పరిశ్రమలు స్థాపించని వారి విషయంలో నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అమరావతిని క్వాంటం కంప్యూటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. క్వాంటం కంప్యూటర్లను రాష్ట్రంలోనే తయారు చేసేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, భవిష్యత్తులో మేడ్ ఇన్ అమరావతి క్వాంటం కంప్యూటర్లు విదేశాలకు ఎగుమతి అయ్యే పరిస్థితి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖలో ఐటీ, టూరిజం రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు డేటా సెంటర్లు, ఏఐ రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

వెంకంపేట పాఠశాలలో పచ్చని సాగు పాఠాలు





- విద్యాధికారుల సూచనలు.. ఉపాధ్యాయుల కృషి.. విద్యార్థుల భాగస్వామ్యం..
- సేంద్రియ కూరగాయలతో మధ్యాహ్న భోజనానికి అదనపు రుచి..
- -ఔరా అనిపిస్తున్న మీటరు పొడవు మునగకాయలు

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

చదువులతోపాటు సాగు పాఠాలనూ నేర్పుతోంది వెంకంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ విద్యార్థులకు కూరగాయల పెంపకంపై ప్రత్యక్ష అవగాహన కల్పిస్తోంది. ఉపాధ్యాయినుల పర్యవేక్షణలో విద్యార్థులు కలిసి పెంచుతున్న ఈ తోటలో సుమారు మీటరు పొడవైన మునగకాయలు కాసి అందరినీ 'ఔరా!' అనిపిస్తున్నాయి. పచ్చగా కళకళలాడుతున్న తోట.. సమష్టి కృషికి, సేంద్రియ సాగుపై పాఠశాల బృందానికి ఉన్న ఆసక్తికి నిదర్శనంగా నిలుస్తోంది.

కూరగాయలు.. ఆకుకూరలతో కళకళ

కిచెన్ గార్డెన్‌లో మునగతోపాటు టమాటా, బెండ, వంగ వంటి కూరగాయలను, పుదీనా, మెంతి, గోంగూర వంటి ఆకుకూరలను పెంచుతున్నారు. సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తూ తోటను సంరక్షిస్తున్నారు. మొక్క ఎదుగుదల నుంచి పూత, కాత వరకు వివిధ దశలను విద్యార్థులు ప్రత్యక్షంగా గమనించే అవకాశం కలుగుతోంది. తరగతి గదిలో నేర్చుకునే విషయాలను తోటలోని మొక్కలతో అనుసంధానించుకోవడంతో సాగుపై వారికి ఆసక్తి పెరుగుతోంది.

విద్యాధికారుల సహకారంతో ముందుకు

జిల్లా విద్యాధికారులు, మండల విద్యాధికారుల సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా కిచెన్ గార్డెన్‌ను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలిపింది. తోట నిర్వహణకు అధికారులు సహకారం, ప్రోత్సాహం అందిస్తున్నారని పేర్కొంది. వారి సూచనలను పాటిస్తూ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని వివరించింది. విద్యాధికారుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల భాగస్వామ్యంతో తోటను చక్కగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపింది.

సేంద్రియ సాగుపై ప్రత్యక్ష అవగాహన

విద్యార్థినీ విద్యార్థులకు కూరగాయల సాగుపై అవగాహన కల్పించడమే కిచెన్ గార్డెన్ ప్రధాన ఉద్దేశమని పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె. పద్మ తెలిపారు. సేంద్రియ ఎరువులను ఎలా తయారు చేసుకోవాలి, కూరగాయల సాగులో వాటి ఉపయోగం ఏమిటి? వంటి అంశాలను విద్యార్థులకు వివరిస్తున్నామన్నారు. రసాయన ఎరువులను విచక్షణారహితంగా ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలను కూడా తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నతనం నుంచే ప్రకృతి పట్ల ప్రేమను, మొక్కలను సంరక్షించే అలవాటును పెంపొందించేందుకు ఈ తోట దోహదపడుతోందని చెప్పారు.

పాఠశాల తోట నుంచి మధ్యాహ్న భోజనంలోకి

తోటలో పండించిన కూరగాయలు, ఆకుకూరలను ప్రతిరోజూ మధ్యాహ్న భోజన తయారీలో వినియోగిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయిని తెలిపారు. విద్యార్థులు తాము పెంచిన మొక్కల నుంచి వచ్చిన కూరగాయలను తమ భోజనంలో చూడటం ప్రత్యేక అనుభూతిని కలిగిస్తోందన్నారు. ఆహారం మన ముందుకు రావడానికి అవసరమైన శ్రమను అర్థం చేసుకునేందుకు కూడా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

సమష్టి కృషితో పచ్చని ఫలితం

కిచెన్ గార్డెన్ నిర్వహణలో ఉపాధ్యాయినులు సీహెచ్. రాణి, వి. సౌభాగ్యతోపాటు విద్యార్థినీ విద్యార్థులు భాగస్వాములవుతున్నట్లు కె. పద్మ తెలిపారు. అందరి సహకారంతో తోటను క్రమం తప్పకుండా సంరక్షిస్తున్నామన్నారు. మొక్కలను పెంచడం ద్వారా విద్యార్థుల్లో బాధ్యత, ఓర్పు, కలిసి పనిచేసే అలవాటు పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు .





పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

- గంభీరావుపేట మండలానికి 458 కొత్త పింఛన్లు మంజూరు
- ఏఎంసీ చైర్మన్ మహమ్మద్ హమీద్

బలగం టీవీ,గంభీరావుపేట

పేదల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహమ్మద్ హమీద్ అన్నారు. .గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ

సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తోందని పేర్కొన్నారు.గంభీరావుపేట మండలానికి కొత్తగా 458 పింఛన్లు మంజూరు అయ్యాయని, ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19 నుంచి జిల్లాలో కొత్తగా మంజూరైన పింఛన్ల నగదును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు .

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు రూ.20,650 కోట్ల రుణమాఫీ ద్వారా 25.20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చామని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అర్హులైన పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని అన్నారు . ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మారుతీరెడ్డి, మేజర్ సర్పంచ్ మల్లుగారి పద్మ, సింగిల్ విండో చైర్మన్ వేశాల వెంకటి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతిగౌడ్, రాష్ట్ర నాయకులు పర్స హన్మండ్లు, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను నిరంతరాయంగా అందించాలని జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ప్రసాద్ వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల, తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ప్రసాద్ సందర్శించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలు, ప్రతిరోజూ అందిస్తున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. సంబంధిత నివేదికలు, రికార్డులను తనిఖీ చేశారు.

అనంతరం వైద్యాధికారులు, సిబ్బందితో సమావేశమై వైద్య సేవల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో సాంకేతిక ఇబ్బందులు, నివేదికల నమోదు, పరిపాలనా పరమైన సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా ప్రజలకు అందించే ప్రాథమిక వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామకృష్ణ, తంగళ్లపల్లి వైద్యాధికారి డాక్టర్ స్నేహ, నేరెళ్ల వైద్యాధికారి డాక్టర్ చంద్రిక, సామాజిక ఆరోగ్య అధికారి సత్యనారాయణ, జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఉమా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ ఒడికి చేరని అమ్ములు.. చివరికి బావిలో విగతజీవిగా

- ముస్తాబాద్‌లో హృదయవిదారక ఘటన..
- చిన్నారి మృతితో గ్రామంలో విషాదఛాయలు



బలగం టీవీ,ముస్తాబాద్:

అప్పుడే లోకాన్ని పూర్తిగా చూడని పసిపాప,అమ్మానాన్నల ఒడిలో అల్లారుముద్దుగా పెరగాల్సిన చిన్నారి అనంతలోకాలకు వెళ్లిపోయింది. గురువారం ఉదయం కనిపించకుండా పోయిన మూడేళ్ల అమ్ములు శుక్రవారం ఉదయం వ్యవసాయ బావిలో విగతజీవిగా కనిపించడంతో కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. ఆ చిన్నారి మరణవార్తతో ముస్తాబాద్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

స్థానికుల వివరాల ప్రకారం.. రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేటకు చెందిన ముచ్చర్ల ఎల్లయ్య, మౌనిక దంపతులు ఏడాదిగా ముస్తాబాద్ శివారులో ఏడాదిగా గుడిసె వేసుకుని ఉంటున్నారు. వీరికి ముగ్గురు సంతానం. చక్కెర అమ్ముకునేందుకు ఎల్లయ్య, సామగ్రి విక్రయించుకునేందుకు మౌనిక గురువారం ఉదయం ఊరిలోకి వెళ్లారు.

మధ్యాహ్నం ఇంటికొచ్చే సరికి వీరి మూడేళ్ల కూతురు అమ్ములు కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన ఎల్లయ్య, మౌనిక చుట్టుపక్కల గాలించారు. తమతోపాటు ఉన్న కుటుంబాలలో వాకబు చేసినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలన్నీ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.సమాచారం అందుకున్న సీఐ నాగేశ్వరరావు, ఎస్సై జ్యోతి పోలీసు సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ చిన్నారి ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఇంటికి కొద్ది దూరంలోని వ్యవసాయ బావిలో అమ్ములు మృతదేహం కనిపించింది.

అల్లారుముద్దుగా పెంచుకున్న బిడ్డ విగతజీవిగా కనిపించడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డుపై నిర్లక్ష్యం.. ఓ కుటుంబానికి తీరని విషాదం

-రాజేశ్వర్‌రావు కాలనీ సమీపంలో రోడ్డు ప్రమాదం.. -చికిత్స పొందుతూ యువకుడి మృతి

బలగం టీవీ,గంభీరావుపేట:



రోడ్డుపై నిర్లక్ష్యంగా ఎలాంటి హెచ్చరికలు లేకుండా నిలిపిన ట్రాక్టర్ ట్రాలీని బైక్ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గంభీరావుపేట మండలం రాజేశ్వర్ నగర్ కాలనీ సమీపంలో చోటు చేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం 6.30 గంటల సమయంలో ఎస్‌కే టిప్పు సుల్తాన్ (33), సయ్యద్ జావేద్(35) హుస్సేన్ పల్సర్ బైక్ పై కామారెడ్డి నుంచి సముద్రాలింగాపూర్ వెళ్తుండగా రాజేశ్వర్‌రావు కాలనీ సమీపంలో ని రహదారిపై ఎలాంటి లైట్లు, హెచ్చరిక సూచికలు లేకుండా నిలిపి ఉంచిన ట్రాక్టర్ ట్రాలీని బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న జావేద్ హుస్సేన్ తీవ్రంగా గాయపడగా, వెంటనే ఎల్లారెడ్డిపేట లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా,అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్. బాలరాజు తెలిపారు. రహదారులపై ట్రాక్టర్ ట్రాలీలు, ఇతర వాహనాలను నిలిపేటప్పుడు తప్పనిసరిగా హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు, వెనుకవైపు కనిపించే లైట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా రహదారులపై వాహనాలను నిలిపి ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆర్. బాలరాజు హెచ్చరించారు.



ఎల్లారెడ్డిపేట ఎస్‌బీఐ ఏటీఎం చోరీ కేసు ఛేదన

-రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్

బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట:

ఎల్లారెడ్డిపేటలో సంచలనం సృష్టించిన ఎస్‌బీఐ ఏటీఎం చోరీ కేసును పోలీసులు ఛేదించారు. పలు రాష్ట్రాల్లో ఏటీఎంలను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.సిరిసిల్ల పట్టణంలో ని డీఎస్పీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ 11న తెల్లవారుజామున ఎల్లారెడ్డిపేటలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలోకి చొరబడిన దుండగులు యంత్రాన్ని ధ్వంసం చేసి అందులోని రూ.6,06,100 నగదుతో పాటు ఏటీఎం యంత్రాన్ని ఎత్తుకెళ్లారని అన్నారు . దీనిపై కేసు నమోదు చేసి, సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి రాజస్థాన్‌కు చెందిన బహదూర్ చౌకీదార్ ప్రతబరామ్ బవారీ (36), గోపాల్ తేజారామ్ బవారీ (34)లను గుర్తించి అరెస్టు చేశామని అన్నారు.విచారణలో నిందితులు రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనూ ఏటీఎం చోరీలకు పాల్పడినట్లు తెలిపారని ,నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు. ఏటీఎంలు, బ్యాంకుల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



కుటుంబ వివాదాల పరిష్కారానికి కౌన్సెలింగ్ ఎంతో అవసరం..

- కుటుంబ బంధాలను బలోపేతం చేసుకోవాలి..
- సైకాలజిస్ట్ కె. పున్నంచందర్

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

కుటుంబాల్లో తలెత్తే చిన్న చిన్న సమస్యలను పరస్పర అవగాహన, సహనం, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ సూచించారు. సిరిసిల్ల పట్టణంలో ని

రాజీవ్ నగర్‌లో మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్, ప్రభుత్వ సాధారణ వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం పవర్‌లూమ్ కార్మికులకు మనోవికాస సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతూ భార్యాభర్తల మధ్య అభిప్రాయ భేదాలు, ఆర్థిక సమస్యలు, పిల్లల పెంపకం, పరస్పర అనుమానాలు, మద్యపానం, పని ఒత్తిడి వంటి అంశాలు కుటుంబ కలహాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేస్తే అవి పెద్ద వాగ్వాదంగా మారి కుటుంబ ప్రశాంతతను దెబ్బతీస్తాయని అన్నారు .కుటుంబ సభ్యులు ఒకరినొకరు నిందించుకోకుండా, అహంకారానికి పోకుండా పరస్పరం మాట్లాడుకోవాలని సూచించారు. కుటుంబ సమస్యలు తీవ్రమైనప్పుడు కౌన్సెలింగ్ తీసుకోవడం ద్వారా అపోహలను తొలగించుకొని, భావోద్వేగ సమస్యలను అర్థం చేసుకొని బంధాలను మెరుగుపరుచుకోవచ్చన్నారు.పవర్‌లూమ్ కార్మికులు వృత్తిపరమైన ఒత్తిడిని కుటుంబ జీవితంపై ప్రభావం చూపకుండా చూసుకోవాలని, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అవసరమైన వారు మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది రాపెల్లి లత, బూర శ్రీమతి, కొండ ఉమ, పవర్‌లూమ్ కార్మికులు పాల్గొన్నారు.



శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతులకు మెరుగైన ఆదాయం..

- -రైతులకు నేల సారాన్ని బట్టి పంటల సాగుపై అవగాహన కల్పించాలి
- -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బలగం టీవీ, వేములవాడ:

శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వేములవాడ, బాబు జగ్జీవన్ రామ్ సిరిసిల్ల, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల పొలాస వారి ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు..ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను ఆది శ్రీనివాస్ సందర్శించి, వాటిలో ప్రదర్శించిన ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాగు విధానాలు, పంటల మార్పిడి, నేల సార పరీక్షలు, రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

పేద కుటుంబాలకు చేయూతే ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల సొంతింటి కల సాకారం
- 670 మందికి కొత్త పింఛన్ల మంజూరు పత్రాలు
- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



బలగం టీవీ, ఇల్లంతకుంట:

పింఛను కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులకు భరోసా, నిరుపేద కుటుంబాలకు ధైర్యమని

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకం కింద కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని 670 మంది లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. పింఛను కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులకు భరోసా, నిరుపేద కుటుంబాలకు ధైర్యమని పేర్కొన్నారు. పేదల కష్టాల్లో అండగా నిలవడం, కులవృత్తులపై ఆధారపడిన వారికి ఆసరా కల్పించడం, దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపడమే చేయూత పథకం లక్ష్యమన్నారు. కొత్త పింఛన్ల మంజూరులో వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. దివ్యాంగులు మరణిస్తే వారి జీవిత భాగస్వామికి సైతం పింఛను అందించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని అన్నారు .

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే అన్నారు. నిరుపేదలకు సొంతింటిని కల్పించడంతోపాటు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టే కార్యక్రమమని పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గవ్యాప్తంగా 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు .

రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనుందని తెలిపారు. కుటుంబ పెద్ద లేదా సంపాదించే వ్యక్తి సహజంగా లేదా ప్రమాదవశాత్తు మరణించినా ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఉచిత బీమా అందించనున్నట్లు తెలిపారు .

ఈ పథకాన్ని ఈ నెల 19న సిరిసిల్లలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో డీఆర్డీవో లక్ష్మీరాజం, మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఎంపీడీవో శశికళ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి, సర్పంచ్ మామిడి రాజు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అమెరికా అధికారులకు హాని తలపెడితే

భూమి మీద ఇరానే ఉండదు

- డొనాల్డ్ ట్రంప్ సంచలన హెచ్చరిక!
- అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్‌కు ప్రాణహాని ఉన్న నేపథ్యంలో ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన అగ్రరాజ్య అధ్యక్షుడు
- తమ పదవీకాలం ముగిసేనాటికి ఇరాన్‌లో ప్రస్తుత నాయకత్వమే కొనసాగితే దానిని తన ఓటమిగా భావిస్తానని స్పష్టీకరణ
- హర్ముజ్ జలసంధిపై పూర్తి నియంత్రణ తమదేనని, 2028 రిపబ్లికన్ వారసుడి ఎంపికకు ఇంకా సమయం ఉందని వెల్లడి



బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:

అమెరికా ఉన్నతాధికారుల ప్రాణాలకు ఇరాన్ ఏమాత్రం హాని తలపెట్టినా అత్యంత తీవ్ర పరిణామాలు ఉంటాయని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (Donald Trump) సంచలన హెచ్చరికలు జారీ చేశారు. అలాంటి దాడులకు పాల్పడితే ఇక భూమి మీద ఇరాన్ దేశమే ఉనికిలో ఉండదని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఓ వార్త సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

Wikipedia

స్కాట్ బెసెంట్‌కు ప్రాణహాని – సైనిక స్థావరానికి మార్పు:

ఇరాన్ నుంచి ప్రాణహాని ఉందన్న నిఘా వర్గాల సమాచారంతో అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ (Scott Bessent) ఇటీవల వాషింగ్టన్ డీసీలోని తన నివాసం నుంచి అత్యంత కట్టుదిట్టమైన అమెరికా సైనిక స్థావరానికి మారారు. ఈ నేపథ్యంలో స్కాట్ బెసెంట్ వంటి ప్రముఖులను ఇరాన్ లక్ష్యంగా చేసుకుని హతమారిస్తే వాషింగ్టన్ స్పందన ఎలా ఉంటుందని అడిగిన ప్రశ్నకు ట్రంప్ తీవ్రంగా బదులిచ్చారు. "వారు ఇకపై ఉనికిలోనే ఉండరు" అని ఆయన కుండబద్దలు కొట్టారు.

ఇరాన్ పాలన కుప్పకూలుతోంది – సైనిక చర్యకు వెనుకాడబోం:

ఇంటర్వ్యూలో భాగంగా ట్రంప్ పశ్చిమాసియా పరిస్థితులు, సైనిక చర్యలపై కీలక వ్యాఖ్యలు చేశారు:

పదవీకాలం ముగిసేనాటికి మార్పు: తాను అధ్యక్ష పదవి నుంచి దిగిపోయే సమయానికి కూడా ఇరాన్‌ను ప్రస్తుత పాలకులే పాలిస్తే, దానిని తాను ఒక వైఫల్యంగా, ఓటమిగా భావిస్తానని ట్రంప్ నిర్మొహమాటంగా చెప్పారు.

సైనిక బలప్రయోగం: అమెరికా మిత్రదేశాలను, నౌకలను ఇరాన్ భయభ్రాంతులకు గురిచేయకుండా అడ్డుకోవడానికి సైనిక బలాన్ని ఉపయోగించేందుకు తాను ఏమాత్రం వెనుకాడబోనని స్పష్టం చేశారు. పరిస్థితులు ప్రతికూలంగా మారితే వెంటనే దాడి చేస్తానని, బహుశా ఇప్పుడే ఆ పని చేసే అవకాశం కూడా ఉందని హెచ్చరించారు.

హర్ముజ్ జలసంధిపై నియంత్రణ: వ్యూహాత్మక హర్ముజ్ జలసంధిపై అమెరికాకు పూర్తి నియంత్రణ ఉందని, యుద్ధానికి ముందు కంటే ఇప్పుడు తాము ఎక్కువ చమురును వెలికితీస్తున్నామని ట్రంప్ పేర్కొన్నారు. గత మూడు వారాలుగా వేగంగా సాగుతున్న తమ ఆపరేషన్ల ఫలితంగా ఇరాన్ పాలన కుప్పకూలుతోందని ఆయన వ్యాఖ్యానించారు.

2028 వారసుడి ఎంపికపై స్పందన:

2028 అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున తన రాజకీయ వారసుడు ఎవరు? అనే ప్రశ్నపై కూడా ట్రంప్ స్పందించారు. ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై ఇప్పుడే నిర్ణయం తీసుకోవడం తొందరపాటు అవుతుందని, అది అప్పటి రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు.



గాజా మానవతా సాయంపై భారత్ కీలక అడుగు

- 50 యూఎన్ దేశాలతో కలిసి ఉమ్మడి పిలుపు!
- శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో గాజా ప్రజలకు సురక్షితమైన, నిరంతర మానవతా సాయం అందించాలని 50 యూఎన్ సభ్య దేశాలతో కలిసి మద్దతు తెలిపిన భారత్
- జోర్డాన్, ఖతార్, యూకే నేతృత్వంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఐక్యరాజ్యసమితిలో భారత డిప్యూటీ శాశ్వత ప్రతినిధి యోజనా పటేల్
- కొత్తగా ఏర్పడనున్న ఇజ్రాయెల్ ప్రభుత్వం మానవతా కారిడార్లను తెరిచి, అత్యవసర వైద్య, నివాస సామగ్రికి అనుమతి ఇవ్వాలని ఉమ్మడి ప్రకటనలో డిమాండ్

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:

శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో గాజా స్ట్రిప్‌లోని ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా మానవతా సాయం, వైద్య సేవలు అందాలని కోరుతూ 50 ఐక్యరాజ్యసమితి (UN) సభ్య దేశాలు ఇచ్చిన ఉమ్మడి పిలుపునకు భారత్ సంపూర్ణ మద్దతు తెలిపింది. గురువారం ఐక్యరాజ్యసమితి వేదికగా జోర్డాన్, ఖతార్ మరియు బ్రిటన్ (UK) నేతృత్వంలో జరిగిన మీడియా సమావేశంలో ఐరాసలో భారత డిప్యూటీ శాశ్వత ప్రతినిధి రాయబారి యోజనా పటేల్ (Ambassador Yojna Patel) పాల్గొని భారత్ వైఖరిని స్పష్టం చేశారు.

మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యత – భారత్:

గాజాలో శాశ్వత శాంతి, స్థిరత్వం కోసం పునరుద్ధరించిన ప్రయత్నాలు అవసరమని భారత్ నొక్కి చెప్పింది. ఈ మేరకు ఐరాసలోని భారత శాశ్వత మిషన్ శుక్రవారం 'ఎక్స్' (X) వేదికగా కీలక ప్రకటన విడుదల చేసింది:

"శీతాకాలం ప్రారంభమవుతున్నందున, గాజాలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పౌరులకు, ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారులకు సురక్షితమైన, స్థిరమైన మరియు ఆటంకం లేని మానవతా సాయం అందించాల్సిన ఆవశ్యకతను భారత్ పునరుద్ఘాటిస్తోంది" అని పేర్కొంది.

అంతర్జాతీయ మానవతా చట్టాలను గౌరవిస్తూ పౌరులను రక్షించాల్సిన అవసరం ఉందని భారత్ స్పష్టం చేసింది.

కొత్త ఇజ్రాయెల్ ప్రభుత్వానికి 50 దేశాల ఉమ్మడి డిమాండ్లు:

ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బ్రెయిన్, బెల్జియం, బ్రెజిల్, కెనడా, ఈజిప్ట్, ఫ్రాన్స్, గ్రీస్ సహా 50 దేశాల తరపున బ్రిటన్ రాయబారి సారా మెకింతోష్ ఉమ్మడి ప్రకటనను చదివి వినిపించారు. ఇజ్రాయెల్ ఎన్నికల అనంతరం కొత్తగా ఏర్పడనున్న ప్రభుత్వానికి ఈ దేశాలు పలు కీలక విజ్ఞప్తులు చేశాయి:

కారిడార్ల నిర్వహణ: గాజా అంతటా వేగవంతమైన మానవతా సాయం అందేలా చూడటంతో పాటు, ఈజిప్ట్ మరియు జోర్డాన్ మానవతా కారిడార్ల నిర్వహణకు సహకరించాలి.

అత్యవసర సామగ్రికి అనుమతి: ప్రజారోగ్యం మరింత క్షీణించకుండా ఉండేందుకు నివాస ఏర్పాట్లు (Shelter), ఇంధనం, తాగునీరు, పారిశుధ్యం మరియు వైద్య సామగ్రికి అదనపు అనుమతులు మంజూరు చేయాలి.

వైద్య రిఫరల్ మార్గాల పునరుద్ధరణ: గాజాలో చికిత్స అందలేని తీవ్రమైన వ్యాధులు, గాయాలతో బాధపడుతున్న వారిని తూర్పు జెరూసలేం, వెస్ట్ బ్యాంక్‌లోని ఆసుపత్రులకు తరలించే వైద్య రిఫరల్ మార్గాలను (Medical referral pathway) తిరిగి ప్రారంభించాలి.

ఆరోగ్య కార్యకర్తలకు రక్షణ: అంతర్జాతీయ చట్టాల ప్రకారం వైద్య సిబ్బంది, ఆసుపత్రులు, అంబులెన్సులకు పూర్తి రక్షణ కల్పించాలని, అలాగే ఆరోగ్య కార్యకర్తలపై జరిగిన దాడులపై పారదర్శకమైన విచారణ జరపాలని ఉమ్మడి ప్రకటనలో డిమాండ్ చేశారు.

శీతాకాలపు సన్నద్ధత చర్యల కోసం గాజాకు నివాస సామగ్రి, నీరు, ఆరోగ్య పరికరాలను అందించడం ద్వారా మానవతా ప్రయత్నాలకు అండగా నిలుస్తామని భారత్ సహా 50 సభ్య దేశాలు ప్రతిజ్ఞ చేశాయి.

శ్రీలంక పునర్నిర్మాణానికి భారత్ భారీ ఆర్థిక సాయం

- 225 మిలియన్ శ్రీలంక రూపాయల గ్రాంట్ ప్రకటన!
- గతేడాది సంభవించిన 'దిత్వా' తుఫాన్ నష్టాల నుంచి కోలుకునేందుకు శ్రీలంకకు 225 మిలియన్ ఎల్‌కేఆర్ (LKR) గ్రాంట్ సాయం అందించనున్న భారత్

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:

పొరుగు దేశం శ్రీలంక కష్టకాలంలో భారత్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. గతేడాది నవంబర్‌లో సంభవించిన భీకర 'దిత్వా' (Cyclone Ditwah) తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల పునరావాసం, పునర్నిర్మాణ పనుల కోసం శ్రీలంకకు 225 మిలియన్ శ్రీలంక రూపాయల (LKR) గ్రాంట్ సాయాన్ని అందించేందుకు భారత్ అంగీకరించింది. కొలంబోలోని భారత హైకమిషన్ శుక్రవారం (నవంబర్ 13) ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది.

Press Trust of India

50 మెడికల్ కియోస్క్‌లు & హెల్త్ ఏటీఎంల ఏర్పాటు:

కొలంబోలో పర్యటిస్తున్న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జే.పీ. నడ్డా (J P Nadda), శ్రీలంక ఆరోగ్య శాఖ మంత్రి నళింద జయతిస్స (Nalinda Jayathissa) మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశం అనంతరం ఈ నిర్ణయం వెలువడింది.

ఈ గ్రాంట్ సాయంతో కనీసం 50 మెడికల్ కియోస్క్‌లు మరియు హెల్త్ ఏటీఎంలను (Health ATMs) భారత్ సరఫరా చేయనుంది.

ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు అవసరమైన రోగనిర్ధారణ (Diagnostic) పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేసేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని భారత హైకమిషన్ తెలిపింది.

వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రులపై ఒత్తిడిని తగ్గించేందుకు ఈ హెల్త్ ఏటీఎంలు దోహదపడనున్నాయి.

100 అదనపు అంబులెన్స్‌ల సరఫరాకు ఒప్పందం:

కొలంబోలో బుధవారం జరిగిన తొలి బిమ్‌స్టెక్ (BIMSTEC) ఆరోగ్య మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు జేపీ నడ్డా మంగళవారం శ్రీలంక చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీలంక అత్యవసర వైద్య సేవలను (1990 Suwa Seriya) మరింత విస్తరించేందుకు 5.28 మిలియన్ అమెరికన్ డాలర్ల (USD) గ్రాంట్ సాయంతో 100 అదనపు అంబులెన్స్‌లను సరఫరా చేసేందుకు భారత్ బుధవారం శ్రీలంకతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. (బంగాళాఖాత ప్రాంతీయ సహకార కూటమి బిమ్‌స్టెక్‌లో భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్, థాయిలాండ్ సభ్య దేశాలుగా ఉన్నాయి).

దిత్వా తుఫాన్ మిగిల్చిన విషాదం:

గతేడాది నవంబర్ 28, 2025న శ్రీలంక తీరాన్ని తాకిన 'దిత్వా' తుఫాన్ ఆ దేశంలో పెను విధ్వంసం సృష్టించింది. దేశంలోని మొత్తం 25 జిల్లాల్లో సంభవించిన భారీ వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 600 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 22 లక్షల మందికి పైగా ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. నాటి నుంచి శ్రీలంక పునర్నిర్మాణంలో భారత్ క్రియాశీలక పాత్ర పోషిస్తోంది.

రష్యాపై ఉక్రెయిన్ భారీ డ్రోన్ల వర్షం

- 1,200 డ్రోన్లతో విరుచుకుపడిన కీవ్; అమెరికా శాంతి చర్చల్లో యూరప్ భద్రతపై కీలక మలుపు!
- రష్యా భూభాగంపై గురువారం రాత్రి ఏకంగా 1,200 డ్రోన్లతో విరుచుకుపడిన ఉక్రెయిన్; రష్యాలో ఏడుగురి మృతి, 17 మందికి గాయాలు
- ప్రతిగా ఉక్రెయిన్‌పై 117 డ్రోన్లతో రష్యా దాడులు; జపోరిజియాలో ఇద్దరు మృతి, ఐదుగురు చిన్నారులు సహా 13 మందికి గాయాలు
- అబుదాబి చర్చల తర్వాత తదుపరి శాంతి చర్చల్లో యూరప్ దేశాలను కూడా భాగస్వామ్యం చేసేందుకు రష్యా అంగీకరించిందని వెల్లడించిన అమెరికా దూత జారెడ్ కుష్నర్

బలగం టీవీ, అంతర్జాతీయ విభాగం:
కీవ్ (ఉక్రెయిన్):

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం దాదాపు ఐదేళ్లకు చేరువవుతున్న తరుణంలో ఇరు దేశాల మధ్య దాడులు మరింత ఉధృతమయ్యాయి. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఉక్రెయిన్ తన యుద్ధ చరిత్రలోనే అతిపెద్ద వైమానిక దాడుల్లో ఒకటిగా రష్యా లక్ష్యాలపై దాదాపు 1,200 డ్రోన్లను ప్రయోగించింది. మరోవైపు, అమెరికా నేతృత్వంలో జరుగుతున్న శాంతి చర్చల్లో ప్రచ్ఛన్న యుద్ధం నాటి నుంచి కొనసాగుతున్న విస్తృత 'యూరప్ భద్రతా ఏర్పాట్లను' (European security arrangements) అజెండాలోకి తీసుకురావడం ఐరోపా దేశాల నేతల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది.

డ్రోన్ దాడులతో దద్దరిల్లిన రష్యా, ఉక్రెయిన్:

రష్యాలో ప్రాణనష్టం: ఉక్రెయిన్ ప్రయోగించిన 1,198 దీర్ఘశ్రేణి డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే, మూడు రష్యన్ ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో 12 ఏళ్ల బాలుడు సహా ఏడుగురు మరణించగా, 17 మంది గాయపడినట్లు స్థానిక అధికారులు తెలిపారు. రష్యా విజయం అనివార్యమన్న మాస్కో వాదనను తిప్పికొడుతూ, తాము ఇంకా బలంగానే ఉన్నామని చాటిచెప్పేందుకు కీవ్ ఈ భారీ దాడికి దిగింది.

పోరిజియాపై రష్యా ప్రతీకారం: రష్యా సైతం రాత్రిపూట ఉక్రెయిన్‌పై 117 డ్రోన్లను ప్రయోగించగా, 17 ఏళ్ల యువకుడు సహా కనీసం ఇద్దరు మరణించారు. శుక్రవారం దక్షిణ జపోరిజియా నగరంలోని నివాస భవనాలపై రష్యా జరిపిన దాడిలో ఐదుగురు చిన్నారులు సహా 13 మంది గాయపడ్డారు. ఐదంతస్తుల భవనాల్లో చిక్కుకున్న 14 మందిని సహాయక సిబ్బంది సురక్షితంగా బయటకు తీశారు.

యూరప్ భద్రతపై చర్చలు – నాటో (NATO) భవిష్యత్తుపై ప్రశ్నార్థకం:

ఈ వారం అబుదాబిలో రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధులతో రెండు రోజుల పాటు చర్చలు జరిపిన అమెరికా ప్రత్యేక దూతలు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ (అధ్యక్షుడు ట్రంప్ అల్లుడు) నేరుగా మాస్కో వెళ్లి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు, అనంతరం డబ్లిన్‌లో యూరోపియన్ యూనియన్ నేతలతో భేటీ అయిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి వివరాలు అందజేశారు.

చర్చల్లోకి యూరప్: ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తున్నందున యూరప్ దేశాలను చర్చల నుంచి దూరం పెట్టాలని ఇన్నాళ్లు పట్టుబట్టిన రష్యా, ఇప్పుడు తదుపరి చర్చల్లో యూరప్‌ను చేర్చేందుకు అంగీకరించిందని జారెడ్ కుష్నర్ 'ఎక్స్' (X) వేదికగా తెలిపారు. దీనివల్ల ఉక్రెయిన్-రష్యా భూభాగ వివాదాలతో పాటు, యుద్ధానంతర విస్తృత యూరప్ భద్రతా ఏర్పాట్లపైనా చర్చించే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

యూరప్ నేతల ఆందోళన: భద్రతా నిర్మాణంపై రష్యా డిమాండ్ల గురించి చర్చించడం మొదలుపెడితే, అది రష్యా వేస్తున్న ఉచ్చులో చిక్కుకోవడమే అవుతుందని ఈయూ అత్యున్నత దౌత్యవేత్త కాజా కల్లాస్ హెచ్చరించారు. ముందుగా కాల్పుల విరమణకు యూరప్ పట్టుబట్టాలని ఆమె అన్నారు. తమ భవిష్యత్తును అమెరికన్లు గానీ, రష్యన్లు గానీ నిర్ణయించడానికి వీల్లేదని లక్సెంబర్గ్ ప్రధాని లూక్ ఫ్రైడెన్ స్పష్టం చేశారు. నాటో (NATO) కూటమిని నిర్వీర్యం చేయడమే మాస్కో లక్ష్యమని 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ వార్' విశ్లేషించింది.

యూరప్ దేశాల అసలు ఉద్దేశాలను, శాంతి ప్రక్రియకు అవి సహకరించే తీరును అర్థం చేసుకున్న తర్వాతే విస్తృత స్థాయి చర్చలపై తుది నిర్ణయం తీసుకుంటామని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు.

బీజింగ్‌లో భారతీయ శాస్త్రీయ నృత్య సందడి

- ఒడిస్సీ నృత్య రీతులను నేర్చుకున్న చైనా కళాభిమానులు!
- బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక ఒడిస్సీ నృత్య వర్క్‌షాప్ నిర్వహణ

బలగం టీవీ, బీజింగ్ (చైనా):

భారతీయ కళలు, సంస్కృతి పట్ల చైనా వాసులు ఎంతో ఆసక్తిని కనబరుస్తున్నారు. చైనా రాజధాని బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయం (Embassy of India) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో చైనా కళాభిమానులు భారతీయ శాస్త్రీయ నృత్య రూపమైన ఒడిస్సీ (Odissi) లోని సున్నితమైన భంగిమలు, అడుగులను ఎంతో ఉత్సాహంగా నేర్చుకున్నారు.

బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయ ప్రాంగణంలో ఉన్న 'స్వామి వివేకానంద సాంస్కృతిక కేంద్రం' వేదికగా అరరోజు పాటు ఈ వర్క్‌షాప్ జరిగింది. ప్రముఖ ఒడిస్సీ నృత్యకారులు సంతోష్ రామ్, సమీర్ కుమార్ పాణిగ్రాహి ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, చైనా కళాభిమానులతో ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

చైనా ఔత్సాహికులు ఒడిస్సీ నృత్య అడుగులను నేర్చుకుంటున్న వీడియోను భారత రాయబార కార్యాలయం గురువారం 'ఎక్స్' (X) వేదికగా పంచుకుంది.దశావతార నృత్య రూపకం, మర్దల వాద్యం హైలైట్:

ఈ కార్యక్రమంలో సంతోష్ రామ్, సమీర్ కుమార్ పాణిగ్రాహి ద్వయం ప్రదర్శించిన శ్రీమహావిష్ణువు దశావతారాల (Dashavatara) నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే కళాకారుడు రోహిత ప్రధాన్ తన సోలో 'మర్దల' (Mardala) వాద్య ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారని రాయబార కార్యాలయం పేర్కొంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత రాయబార కార్యాలయ డిప్యూటీ చీఫ్ శ్వేతా సింగ్ ప్రసంగించారు.

కివీస్ చేతిలో భారత్‌కు భారీ ఓటమి

- 244 పరుగుల తేడాతో గెలిచి సిరీస్ ఆశలు నిలుపుకున్న న్యూజిలాండ్!
- 1-2తో సిరీస్‌లో నిలిచిన ఆతిథ్య జట్టు
- మాథ్యూ హెన్రీ (6/27) నిప్పులు చెరిగే పేస్ బౌలింగ్; స్కోరు బోర్డుపై ఒక్క పరుగు కూడా చేరకుండానే రోహిత్, కోహ్లీ, అయ్యర్ సున్నా చొప్పున అవుట్
- విల్ యంగ్ (125) అద్భుత శతకం; 334 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో 26.4 ఓవర్లలో కేవలం 89 పరుగులకే కుప్పకూలిన టీమిండియా



బలగం టీవీ, క్రీడా విభాగం:

మౌంట్ మాంగనుయ్ (న్యూజిలాండ్):

టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుని, వన్డే సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లు నెగ్గి జోరుమీదున్న భారత జట్టుకు న్యూజిలాండ్ గట్టి షాకిచ్చింది. శుక్రవారం జరిగిన నాలుగో వన్డేలో ఆతిథ్య కివీస్ జట్టు 244 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను 1-2తో న్యూజిలాండ్ సజీవంగా నిలుపుకుంది. నిర్ణయాత్మక ఐదో, ఆఖరి వన్డే ఆదివారం ఇదే వేదికపై జరగనుంది.

హెన్రీ పేస్ తాకిడికి సున్నాకే మూడు వికెట్లు:

334 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు పేసర్ మాథ్యూ హెన్రీ మొదటి ఓవర్లోనే కోలుకోలేని దెబ్బకొట్టాడు. స్కోరు బోర్డుపై ఒక్క పరుగు కూడా చేరకముందే భారత టాప్ ఆర్డర్ పెవిలియన్‌కు క్యూ కట్టింది:

తొలి బంతికే ఓపెనర్ రోహిత్ శర్మ (0) స్లిప్‌లో అలెన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

ఐదో బంతిని డిఫెండ్ చేసే ప్రయత్నంలో విరాట్ కోహ్లీ (0) క్లీన్ బౌల్డ్ అయ్యాడు.

ఆఖరి బంతికి స్టాండిన్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (0) ఎల్బీడబ్ల్యూగా వెనుదిరగడంతో భారత్ 0/3తో పీకల్లోతు కష్టాల్లో పడింది.

వన్డే క్రికెట్ చరిత్రలో ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి మూడు వికెట్లు కోల్పోయిన రెండో జట్టుగా భారత్ చెత్త రికార్డు మూటగట్టుకుంది (ఇంతకుముందు 1997లో సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో పాకిస్థాన్ ఈ జాబితాలో ముందుంది).

విలవిల్లాడిన భారత బ్యాటింగ్ ఆర్డర్:

రుతురాజ్ గైక్వాడ్ (5) విఫలంకాగా, అక్షర్ పటేల్ (21), ఇషాన్ కిషన్ (27 టాప్ స్కోరర్) మాత్రమే కొద్దిసేపు ప్రతిఘటించారు. కానీ మాథ్యూ హెన్రీ (6/27), జాక్ ఫోషర్ (3/31) విజృంభణతో భారత బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. నమన్ ధీర్ (21) మినహా మిగతావారంతా విఫలమవడంతో టీమిండియా కేవలం 26.4 ఓవర్లలో 89 పరుగులకే కుప్పకూలింది. పరుగుల పరంగా వన్డేల్లో భారత్‌కు ఇది రెండో అతిపెద్ద పరాజయం (2000లో శ్రీలంక చేతిలో 245 పరుగుల తేడాతో ఓడిన రికార్డు తర్వాత ఇదే పెద్దది).

విల్ యంగ్ సెంచరీ – కివీస్ భారీ స్కోరు:

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 10 వికెట్లకు 333 పరుగులు చేసింది.

ఓపెనర్ విల్ యంగ్ (108 బంతుల్లో 125; 14 ఫోర్లు, 4 సిక్సర్లు) అద్భుత శతకంతో చెలరేగాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలో యంగ్ ఇచ్చిన క్యాచ్‌లను రోహిత్, ఇషాన్ డ్రాప్ చేయగా.. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కివీస్‌కు భారీ స్కోరు అందించాడు.

టిమ్ సిఫర్ట్ (58), ఫిన్ అలెన్ (41) రాణించారు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ (2/39) మాత్రమే కొద్దిగా పొదుపుగా బౌలింగ్ చేయగా, మిగతా బౌలర్లు విఫలమయ్యారు. అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన కనబరిచిన మాథ్యూ హెన్రీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.



నేడే భారత్-పాకిస్థాన్ మెగా ఫైనల్..

- ప్రతీకారమే లక్ష్యంగా రంగంలోకి దిగనున్న యువ భారత్!
- రికార్డు స్థాయిలో 9వ టైటిల్‌ను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా శనివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో అమీతుమీ తేల్చుకోనున్న టీమిండియా
- టోర్నీలో 303 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్న భారత ఓపెనర్ ఆర్యవీర్ సెహ్వాగ్; 11 వికెట్లతో చెలరేగుతున్న పేసర్ ఇషాన్ సూద్
- లీగ్ దశలో ఎదురైన ఓటమికి, గతేడాది ఫైనల్ పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలని పట్టుదలతో ఉన్న యువ జట్టు

బలగం టీవీ, క్రీడా విభాగం:

అండర్-19 ఆసియా కప్ 2026 టోర్నమెంట్‌లో అత్యంత ఉత్కంఠభరితమైన పోరుకు రంగం సిద్ధమైంది. శనివారం జరగనున్న తుది పోరులో చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. గత ఎడిషన్ ఫైనల్లోనూ, ఈ టోర్నీ లీగ్ దశలోనూ పాకిస్థాన్ చేతిలో ఎదురైన పరాజయాలకు ఈసారైనా చెక్ పెట్టి, ట్రోఫీని కైవసం చేసుకోవాలని భారత యువ జట్టు కసిగా ఉంది.

కీలక ఆటగాళ్లపై భారీ అంచనాలు:

ఆర్యవీర్ సెహ్వాగ్: భారత మాజీ దిగ్గజ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడైన ఆర్యవీర్ సెహ్వాగ్ ఈ టోర్నీలో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటివరకు 303 పరుగులు సాధించి టోర్నీలో టాప్ స్కోరర్‌గా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఫైనల్లోనూ అతడి జోరు భారత్‌కు అత్యంత కీలకం.

ఇషాన్ సూద్: బౌలింగ్ విభాగంలో పేసర్ ఇషాన్ సూద్ కేవలం 4 మ్యాచ్‌ల్లోనే 11 వికెట్లు పడగొట్టి భారత దాడిని ముందుండి నడిపిస్తున్నాడు.

మిడిలార్డర్ బాధ్యత: కెప్టెన్ లక్ష్య రాయ్‌చందానీ, అన్వయ్ ద్రవిడ్, అర్జున్ రాజ్‌పుత్, వీకే వినీత్ వంటి వారు అడపాదడపా రాణించినప్పటికీ, ఫైనల్ వంటి హై-ప్రెజర్ మ్యాచ్‌లో మిడిలార్డర్ సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉంది. అలాగే బౌలింగ్‌లో సూద్‌తో పాటు స్పిన్నర్లు రాజ్‌పుత్, మనాల్ చౌహాన్‌లు కూడా కివీస్ బ్యాటర్లను కట్టడి చేయాల్సి ఉంది.

లీగ్ ఓటమికి ప్రతీకారం తీర్చుకుని, ఆసియా కప్‌ను మరోసారి భారత్ ముద్దాడాలని కోట్లాది మంది అభిమానులు ఆశిస్తున్నారు.

ఐజీపీఎల్ (IGPL) టైటిల్ గగన్‌జీత్ భుల్లార్ దే...

- 7వ టైటిల్ కైవసం; జట్ల విభాగంలో ఆతిథ్య హైదరాబాద్ ఫైర్‌బర్డ్స్‌దే విజయం!
- హైదరాబాద్‌లోని ఫీనిక్స్ ఇన్విటేషనల్ గోల్ఫ్ టోర్నీలో యువ ఆటగాడు రాఘవ్ చుగ్‌ను ప్లే-ఆఫ్‌లో ఓడించి విజేతగా నిలిచిన గగన్‌జీత్ భుల్లార్
- ఈ సీజన్‌లో భుల్లార్‌కు ఇది నాలుగో విజయం కాగా, గత వారం వూటీ గోల్ఫ్ కౌంటీ తర్వాత వరుసగా రెండో ప్లే-ఆఫ్ గెలుపు
- జట్ల విభాగంలో 27-అండర్ స్కోరుతో ఫీనిక్స్ హైదరాబాద్ ఫైర్‌బర్డ్స్ టైటిల్ కైవసం; నవంబర్ 18-20 తేదీల్లో పుణెలో తదుపరి టోర్నీ



బలగం టీవీ, క్రీడా విభాగం:

అనుభవజ్ఞుడైన భారత గోల్ఫర్ గగన్‌జీత్ భుల్లార్ (Gaganjeet Bhullar) తన ఆత్మవిశ్వాసం, అపార అనుభవంతో మరోసారి సత్తా చాటాడు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా ముగిసిన 'ఫీనిక్స్ ఇన్విటేషనల్ హైదరాబాద్' టోర్నమెంట్‌లో యువ గోల్ఫర్ రాఘవ్ చుగ్‌ను ఉత్కంఠభరిత ప్లే-ఆఫ్‌లో ఓడించి తన కెరీర్‌లో ఏడో ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ (IGPL) టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

ఈ సీజన్‌లో భుల్లార్‌కు ఇది నాలుగో టైటిల్ కావడం విశేషం. గత వారం వూటీ గోల్ఫ్ కౌంటీలో జరిగిన టోర్నీని కూడా ప్లే-ఆఫ్‌లోనే గెలుచుకున్న భుల్లార్, ఇప్పుడు వరుసగా రెండో వారమూ అదే తరహాలో విజేతగా నిలిచాడు.

ప్లే-ఆఫ్‌లో ఉత్కంఠ పోరు:

విమ్రూ చెన్నై లయన్స్ జీసీ తరపున ఆడిన భుల్లార్ 16, 17వ హోల్స్‌లో వరుస బర్డీలు సాధించి 14-అండర్ స్కోరుకు చేరుకున్నాడు. అంతకుముందు ఆధిక్యంలో ఉన్న ఫీనిక్స్ హైదరాబాద్ ఫైర్‌బర్డ్స్ జీసీ ఆటగాడు రాఘవ్ చుగ్, తన చివరి హోల్‌లో తప్పనిసరిగా చేయాల్సిన బర్డీని సాధించి స్కోరును సమం చేయడంతో మ్యాచ్ ప్లే-ఆఫ్‌కు దారితీసింది. పార్-4 18వ హోల్‌పై జరిగిన షూట్-అవుట్‌లో భుల్లార్ పైచేయి సాధించి ట్రోఫీని ఎగరేసుకుపోయాడు.

ఇతర క్రీడాకారుల ప్రదర్శన:

మూడో స్థానం: ఫీనిక్స్ హైదరాబాద్ ఫైర్‌బర్డ్స్ జీసీ ఆటగాడు సచిన్ బైసోయా 13-అండర్ స్కోరుతో మూడో స్థానంలో నిలిచాడు.

నాలుగో స్థానం: ఫ్లయింగ్‌మ్యాన్ కోల్‌కతా టైగర్స్ ఆటగాడు కార్తీక్ శర్మ (రోజులో అత్యుత్తమంగా 9-అండర్ 63 స్కోరు), హర్షజీత్ సింగ్ సేథీ (70), శౌర్య బిను (64) 12-అండర్ స్కోరుతో సంయుక్తంగా నాలుగో స్థానంలో నిలిచారు. 2026 సీజన్‌లో కార్తీక్, హర్షజీత్‌లకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన.

ఏడో స్థానం: గ్రీన్ ఫ్యూయల్స్ వైజాగ్ డాల్ఫిన్స్ జీసీ ఆటగాడు ఎం. ధర్మ, సవాయ్ హమేంద్ర సింగ్ భాటి, అర్జున్ ప్రసాద్ 11-అండర్ స్కోరుతో ఏడో స్థానంలో నిలవగా; ఒలింపియన్ ఉదయన్ మానె, శివ్ కపూర్, దానిష్ వర్మ 10-అండర్ స్కోరుతో పదో స్థానంలో నిలిచారు.

జట్ల విభాగంలో హైదరాబాద్ ఫైర్‌బర్డ్స్ జయభేరి:

టీమ్ కాంటెస్ట్‌లో ఆతిథ్య ఫీనిక్స్ హైదరాబాద్ ఫైర్‌బర్డ్స్ (రాఘవ్ చుగ్, సచిన్ బైసోయా, రంజిత్ సింగ్, అర్జున్ భాటి) 27-అండర్ స్కోరుతో విజేతగా నిలిచింది. ఫ్లయింగ్‌మ్యాన్ కోల్‌కతా టైగర్స్, చెన్నై లయన్స్ జట్లు 26-అండర్ స్కోరుతో సంయుక్తంగా రెండో స్థానాన్ని పంచుకున్నాయి. ఐజీపీఎల్ తదుపరి టోర్నమెంట్ నవంబర్ 18 నుంచి 20 వరకు పుణె వేదికగా జరగనుంది.

డీడీసీఏ (DDCA)లో ఎన్నికల వేడి

- 6 ఏళ్ల పదవీకాలం ముగియడంతో కొత్త ఎన్నికల కోసం బీసీసీఐకి 27 మంది సభ్యుల లేఖ!
- డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీ, కోశాధికారి హరీశ్ సింగ్లా ఆరేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్నందున తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియాకు లేఖ
- నవీన్ జిందాల్ (25 మంది సభ్యుల సంతకాలతో), రమణ్ సలూజా వేర్వేరుగా లేఖలు పంపిస్తూ తప్పనిసరి 'కూలింగ్-ఆఫ్ పీరియడ్' (Cooling-off Period) నిబంధనను గుర్తు చేసిన వైనం
- కార్యదర్శి అశోక్ శర్మ పదవీకాలంపైనా అభ్యంతరాలు; బీసీసీఐ పెద్దల ఆదేశాల కోసం ఎదురుచూస్తున్న ప్రస్తుత కార్యవర్గం

బలగం టీవీ, క్రీడా విభాగం:

దిల్లీ అండ్ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ (DDCA) పరిపాలనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. డీడీసీఏ ప్రస్తుత అధ్యక్షుడు రోహన్ జైట్లీ (Rohan Jaitley), కోశాధికారి హరీశ్ సింగ్లా తమ ఆరేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నందున రాష్ట్ర సంఘానికి తక్షణమే కొత్త ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ 27 మంది డీడీసీఏ సభ్యులు బీసీసీఐ (BCCI) కార్యదర్శి దేవాజిత్ సైకియాకు లేఖ రాశారు.

నవీన్ జిందాల్ మరో 25 మంది సభ్యుల సంతకాలతో కూడిన లేఖను పంపగా, రమణ్ సలూజా ప్రత్యేకంగా మరో వినతిపత్రాన్ని బీసీసీఐకి అందజేశారు.

లోధా కమిటీ నిబంధనలు – కూలింగ్-ఆఫ్ పీరియడ్:

ప్రస్తుతం బీసీసీఐ ఇంకా 'నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్' పరిధిలోకి రాలేదు, జస్టిస్ లోధా కమిటీ రూపొందించిన రాజ్యాంగాన్నే అనుసరిస్తోంది.

బీసీసీఐ, డీడీసీఏ రాజ్యాంగ నిబంధనల ప్రకారం.. రాష్ట్ర క్రికెట్ సంఘంలో గానీ, బీసీసీఐలో గానీ వరుసగా ఆరేళ్ల పాటు (మూడేళ్ల చొప్పున రెండు పర్యాయాలు) పదవిలో కొనసాగిన ఏ ఆఫీస్ బేరర్ అయినా తప్పనిసరిగా మూడేళ్ల పాటు 'కూలింగ్-ఆఫ్ పీరియడ్'కు వెళ్లాల్సి ఉంటుంది.

2020 నవంబర్ 10న బాధ్యతలు స్వీకరించిన రోహన్ జైట్లీ, హరీశ్ సింగ్లాలు 2026 నవంబర్ 9 నాటికి నిరంతరాయంగా ఆరేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారని రమణ్ సలూజా తన లేఖలో పేర్కొన్నారు. డీడీసీఏ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ క్లాజ్ 8(4) ప్రకారం వారు ఇకపై అపెక్స్ కౌన్సిల్‌లో కొనసాగడానికి అనర్హులని స్పష్టం చేశారు.

అలాగే 2024లో డీడీసీఏ కార్యదర్శిగా నియమితులయ్యే ముందు తొమ్మిదేళ్ల పాటు అపెక్స్ కౌన్సిల్ సభ్యుడిగా పనిచేసిన 67 ఏళ్ల అశోక్ శర్మ కూడా కూలింగ్-ఆఫ్ పీరియడ్‌కు వెళ్లాలని సలూజా డిమాండ్ చేశారు. అయితే అపెక్స్ కౌన్సిల్ సభ్యుడి పదవీకాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటారా లేదా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

ప్రతిపక్ష వర్గం ప్రశ్నలు – బీసీసీఐ నిర్ణయంపై ఉత్కంఠ:

లోధా రాజ్యాంగం ప్రకారమే డీడీసీఏ నడుస్తుంటే, ఆరేళ్లు పూర్తయిన తర్వాత కూడా రోహన్ జైట్లీ ఎందుకు కూలింగ్-ఆఫ్ పీరియడ్‌కు వెళ్లడం లేదని డీడీసీఏ మాజీ కార్యదర్శి, ప్రతిపక్ష వర్గ నేత వినోద్ తిహారా ప్రశ్నించారు.

మరోవైపు, ఈ వ్యవహారంపై రోహన్ జైట్లీ స్పందనకు అందుబాటులోకి రాలేదు. అయితే బీసీసీఐలోని కీలక పెద్దల నుంచి వచ్చే ఆదేశాల కోసమే ప్రస్తుత ఆఫీస్ బేరర్లు ఎదురుచూస్తున్నట్లు సమాచారం. ఒకవేళ బీసీసీఐ త్వరలో నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్ పరిధిలోకి వస్తే, వారికి కూలింగ్-ఆఫ్ నిబంధన నుంచి మినహాయింపు లభించే అవకాశం ఉందన్న ఆశతోనే వారు వేచి చూస్తున్నారని డీడీసీఏ వర్గాలు పేర్కొంటున్నాయి.

భారత బ్యాటింగ్ వైఫల్యం.. కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర ఆందోళన!



- తక్కువ స్కోరు కంటే 26-27 ఓవర్లలోనే ఇన్నింగ్స్ ముగిసిపోవడం పెద్ద ఆందోళనకరమని, దక్షిణాఫ్రికా ప్రపంచకప్ పరిస్థితులు కూడా ఇలాగే ఉంటాయని హెచ్చరిక
- తొలి 10 ఓవర్లలో వికెట్లు కోల్పోకుండా 35-40 పరుగులు చేసినా సరిపోతుందని, కివీస్ పేసర్ల బౌలింగ్‌లో బ్యాటర్లు సందిగ్ధత వీడాలని సూచన

బలగం టీవీ, క్రీడా విభాగం:

న్యూజిలాండ్‌తో శుక్రవారం జరిగిన నాలుగో వన్డేలో భారత జట్టు కేవలం 89 పరుగులకే కుప్పకూలి 244 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలవ్వడంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ (Gautam Gambhir) తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్‌కు సన్నద్ధమవుతున్న తరుణంలో, ఇదే తరహా పిచ్‌లపై భారత బ్యాటింగ్ ఆర్డర్ వరుసగా కుప్పకూలడం జట్టుకు మంచిది కాదని ఆయన స్పష్టం చేశారు.

వేగంగా వికెట్లు కోల్పోవడమే అసలు సమస్య:

మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో గంభీర్ మాట్లాడుతూ జట్టు ప్రదర్శనపై నిర్మొహమాటంగా స్పందించారు:

"90 పరుగుల లోపే ఆలౌట్ అయినప్పుడు ఎవరికైనా ఆందోళన కలుగుతుంది. నాకు మాత్రం ఎందుకు కలగదు? వచ్చే ఏడాది ప్రపంచకప్‌లో మనం ఎదుర్కోబోయే పరిస్థితులకు ఇవి అత్యంత దగ్గరగా ఉంటాయి" అని గంభీర్ అన్నారు.

"తక్కువ పరుగులు చేయడం కంటే, మనం ఎంత వేగంగా (కేవలం 26-27 ఓవర్లలోనే) ఆలౌట్ అయ్యామన్నదే పెద్ద ఆందోళన కలిగించే విషయం" అని ఆయన పేర్కొన్నారు.

తొలి 10 ఓవర్ల వ్యూహంపై కీలక వ్యాఖ్యలు:

గత మ్యాచ్‌లోనూ వర్షం కారణంగా కుదించిన లక్ష్య ఛేదనలో (135 పరుగులు) భారత్ 111 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన విషయాన్ని గంభీర్ గుర్తుచేశారు. స్వింగ్ అయ్యే బంతులను ఎదుర్కోవడానికి సాంకేతికంగానే కాకుండా మానసికంగానూ సిద్ధంగా ఉండాలని సూచించారు.

భారత్‌కు భిన్నంగా పిచ్‌లు: భారత్‌లో తొలి 10 ఓవర్లు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటాయని, కానీ న్యూజిలాండ్ వంటి దేశాల్లో మొదటి 10 ఓవర్లే అత్యంత కష్టతరమని గంభీర్ విశ్లేషించారు. ఈ దశలో వికెట్లు కోల్పోకుండా 35 లేదా 40 పరుగులు చేసినా సరిపోతుందని అభిప్రాయపడ్డారు.

సందిగ్ధత వీడాలి: న్యూజిలాండ్ పేసర్లు మాథ్యూ హెన్రీ (6/27), కైల్ జేమీసన్ వేసిన గుడ్ లెంగ్త్ బంతులను ముందుకు వచ్చి ఆడాలా లేక బ్యాక్ ఫుట్‌పై ఆడాలా అన్న సందిగ్ధతలో భారత బ్యాటర్లు వికెట్లు సమర్పించుకున్నారని, ఈ విషయంలో మరింత స్పష్టతతో ఆడాల్సిన అవసరం ఉందని గంభీర్ తేల్చిచెప్పారు.

సింగపూర్ క్లాసిక్ స్క్వాష్: క్వార్టర్స్‌లోకి ప్రవేశించిన సూరజ్ చంద్!

బలగం టీవీ, క్రీడా విభాగం:


సింగపూర్ క్లాసిక్ పీఎస్ఏ (PSA) ఛాలెంజర్ స్క్వాష్ టోర్నమెంట్‌లో భారత ఆటగాడు సూరజ్ చంద్ (Suraj Chand) అద్భుత ప్రదర్శనతో పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లోకి దూసుకెళ్లాడు. శుక్రవారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో ఆరో సీడ్‌గా బరిలోకి దిగిన సూరజ్ చంద్.. ఆస్ట్రేలియా ఆటగాడు బెంజమిన్ రాట్కిఫ్‌పై 11-6, 11-4, 11-4 తేడాతో ఏకపక్షంగా విజయం సాధించాడు. గత ఆగస్టులో ప్రపంచ యూనివర్సిటీ ఛాంపియన్‌గా నిలిచిన సూరజ్, అదే జోరును ఇక్కడా కొనసాగిస్తున్నాడు.

తదుపరి క్వార్టర్స్‌లో సంజయ్ జీవాతో పోరు:

సెమీస్ స్థానం కోసం జరిగే క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో సూరజ్ చంద్.. మలేషియాకు చెందిన ప్రపంచ 60వ □్యాంక్ క్రీడాకారుడు సంజయ్ జీవా (Sanjay Jeeva) తో తలపడనున్నాడు. రెండో రౌండ్‌లో సంజయ్ జీవా భారత ఆటగాడైన ఓం సెమాల్‌ను 11-9, 11-9, 11-8 తేడాతో ఓడించి క్వార్టర్స్‌కు అర్హత సాధించాడు.

మహిళల విభాగంలో ఎదురుదెబ్బ:

మరోవైపు మహిళల సింగిల్స్ విభాగంలో భారత్‌కు నిరాశ ఎదురైంది. టోర్నీలో మూడో సీడ్‌గా బరిలోకి దిగిన అగ్రశ్రేణి క్రీడాకారిణి తన్వి ఖన్నాతో పాటు సన్యా వత్స్, రధికా సీలన్ కూడా రెండో రౌండ్‌లోనే ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించారు.





జైపూర్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ మైనపు విగ్రహం ఆవిష్కరణ

- 'నా జీవితంలో గర్వకారణమైన క్షణమిది' అంటూ భావోద్వేగం!
- జైపూర్‌లోని నహర్‌గఢ్ హిస్టారికల్ వ్యాక్స్ మ్యూజియంలో తన మైనపు విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించిన భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్
- 2025 నవంబర్‌లో హర్మన్‌ప్రీత్ సారథ్యంలో భారత్ మహిళల వన్డే ప్రపంచకప్ గెలిచిన చారిత్రక విజయానికి గుర్తుగా విగ్రహ ఏర్పాటు

బలగం టీవీ, క్రీడా విభాగం:

భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (Harmanpreet Kaur) అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని ప్రఖ్యాత నహర్‌గఢ్ హిస్టారికల్ మ్యూజియంలో (Jaipur Wax Museum) ఏర్పాటు చేసిన తన మైనపు విగ్రహాన్ని హర్మన్‌ప్రీత్ శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు.

చారిత్రక ప్రపంచకప్ విజయానికి గుర్తుగా..:

గతేడాది (2025) నవంబర్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలో భారత మహిళల జట్టు తొలిసారిగా మహిళల వన్డే ప్రపంచకప్‌ను కైవసం చేసుకుని చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ చారిత్రక విజయానికి, దేశ క్రీడారంగానికి ఆమె అందించిన సేవలకు గౌరవసూచకంగా మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జైపూర్ వ్యాక్స్ మ్యూజియం అప్పట్లోనే నిర్ణయించింది.

విగ్రహావిష్కరణ అనంతరం హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఇది తన జీవితంలో ఎంతో గర్వకారణమైన క్షణమని అభివర్ణించారు. తన మైనపు విగ్రహాన్ని చూడటం ఇదే మొదటిసారని చెబుతూ, అత్యంత సహజంగా దీనిని తీర్చిదిద్దిన మ్యూజియం కళాకారులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నహర్‌గఢ్ మ్యూజియంలో సందర్శకుల వీక్షణార్థం ఈ విగ్రహాన్ని ప్రదర్శనకు ఉంచనున్నారు.